మే- 1993

వెల: రూ॥ 4.00

పాఠకుల దృష్టిలో...

మార్చినెల స్రవంతి మనోహరంగా వుంది. అందులో ఈమని దయానందగారి ప్రకృతి వైపరీత్యం కవిత బ్రహ్మాండంగా వుంది. విషయాన్ని సుదీర్ఘంగా రసమయంగా పొడిగించుకుంటు పోవడం కవి ప్రతిభయేనని చెప్పవచ్చు. వచన కవిత అంటే అలా వుండాలన్నట్టు మహాకవి కుందుర్తినే జ్ఞాపకానికి తెచ్చింది.

కె. శ్రీశైలం
హైదర్‌నగర్

గ మ ని క

మే నెల పత్రికను జూన్ నెలలో పాఠకులకు అందిస్తున్నాము. స్రవంతి ప్రచురణ వెనకబడినది. అందుకు ప్రెస్‌లో కలిగిన ఇబ్బంది ముఖ్యకారణం. అందువల్లనే పేజీలుకూడా తగ్గించవలసి వచ్చింది. రెండు మూడు నెలల్లో స్రవంతి సరైన సమయానికి, పూర్తి పేజీలతో వెలువడగలదని ఆశిస్తున్నాము. పాఠకులు మన్నించగలరని విశ్వసిస్తున్నాము.

సంపాదకులు

ఫోన్ ; 36866

టెలిగ్రామ్: హిందీ సంఘ్

470

స్రవంతి

సాహిత్య మాసపత్రిక

మే 1993

సంపాదకులు

శ్రీ వేమూరి ఆంజనేయ శర్మ

శ్రీ ఈమని దయానంద

శ్రీ అన్నదానం శంకరశాస్త్రి

దక్షిణ భారత హిందీ ప్రచార సభ–ఆంధ్ర

ఖైరతాబాద్-హైదరాబాద్-500 004

సంవత్సర చందా

40–00 రూ॥

విడిప్రతి

4–00 రూ॥

Recommended for use in all the Public libraries and School Libraries by the Director of public Libraries, Andhra State Madras, Vide proceedings in No. 30/55 dated 6th January 1955.



1. సంపాదకీయం
2. కన్యాశుల్కం—పూటకూళ్ళమ్మ — డా॥ సి. గోవిందరాజు
3. చంద్రరేఖా విలాపం—తొలి వికట ప్రబంధం — డా॥ వెలగంద సత్యానందరావు
4 కవిత్వానికి ఆరంభదశ కాలం — సోమసుందర్
5. తెలుగు నేల — ధూర్జటి వేంకట బాబాజీ
6 భారత ప్రశస్తి — డి. వి. మురళీమోహనాచార్య
7. కవితలు — కీ॥ శే॥ శంకరగంటి రంగాచార్యులు
8. అద్రికి అర్ఘ్య మణిహారం—ఆంధ్రపురాణం — డా॥ అయ్యల సోమయాజుల గోపాలరావు
9. శ్రీశ్రీ సాహిత్యంలో సమాజం — బి. వి. యస్. సత్యనారాయణ
10. రాయప్రోలు సాహితీ వ్యక్తిత్వం — మాదిరాజు రంగారావు
11. పుస్తక సమీక్ష
12. వార్తావాహిని

సంపాదకీయం

అమృతోత్సవం

1993–94 సంవత్సరంలో దక్షిణ భారత హిందీ ప్రచార సభ **అమృతోత్సవం** జరగనున్నది. అందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడనున్నవి. ఈ విషయం స్రవంతి పాఠకులకు ఇది వరకే మనవి జేసివున్నాము. ముఖ్యంగా ఈ ఉత్సవాల సందర్భంలో వివిధ కార్యక్రమ నిర్వహణకు 75 లక్షల రూపాయలు నిధి వసూలు చేయవలెననీ, 75 వేల మంది కొత్త విద్యార్థులకు హిందీ నేర్పించ వలెననీ జరిగిన నిర్ణయం చాలా ముఖ్యమైనది నిధి సేకరణ ప్రారంభమైనది. దాదాపు 16 లక్షల వరకు నిధి సేకరణ ఇంతవరకు జరిగిందని తెలియజేయడానికి సంతోషంగా వున్నది. ఈ ఉత్సవం ముగిసే సమయానికి నిధి పూర్తిగా వసూలు కాగలదని విశ్వసిస్తున్నాము. 75 వేల మంది హిందీ విద్యార్థుల విషయంలో అమృతహిందీ అనే పేరుతో ఒక కొత్త పరీక్ష ప్రారంభింపబడింది. ఆ పరీక్షకు ఉపయోగించుటకు ఒక ప్రత్యేక పుస్తకం రూపొందించబడింది. ప్రచారకుల సహకారంతో ఈ కార్య క్రమాన్ని గూడా విజయవంతం చేయగలమని విశ్వాసంతో వున్నాము. కేంద్రంలోనూ, రాష్ట్రాల లోనూ ఉత్సవ సమితులు తొందరలోనే నిర్మాణం కాగలవు. నిధి వినియోగానికి ఈ క్రింది కార్య క్రమం నిర్ణయించబడింది.

1. మద్రాసులో ప్రారంభించబడిన జాతీయ పరిశోధనా గ్రంథాలయ విస్తరణకు 20 లక్షలు
2. మద్రాసు నగరంలోనూ, దక్షిణ రాష్ట్రాలలోనూ హిందీ ప్రచార విస్తరణకు 5 లక్షలు
3. దక్షిణ భాషా గ్రంథాలను హిందీలోకి అనువదించి ప్రచురించుటకు 3 లక్షలు
4. హిందీ ప్రచారం కొరకు జీవితాంతం సేవజేసిన హిందీ కార్యకర్తల సన్మానానికి 3 లక్షలు
5. మద్రాసులోనూ, రాష్ట్రాలలోనూ కార్యకర్తల నివాస భవన నిర్మాణానికి 10 లక్షలు
6. కేంద్రంలోనూ ప్రాంతాలలోనూ అమృతోత్సవ కార్యక్రమ నిర్వహణకు 4 లక్షలు

7. దక్షిణ దేశ హిందీ ప్రచార ఇతిహాస గ్రంథ ప్రచురణకు 10 లక్షలు

8. మద్రాసులోనూ, రాష్ట్రాలలోనూ అతిథి గృహనిర్మాణానికి 21 లక్షలు

జాతీయ పరిశోధనా గ్రంథాలయ వికాసం వీటిలో చాలా ముఖ్యమైనది. దక్షిణ విశ్వవిద్యాలయాలలో ముఖ్యంగా తులనాత్మక సాహిత్య పరిశోధన ఎక్కువగా జరుగుతున్నది. విశ్వవిద్యాలయాలలో గ్రంథాలయాలున్నా హిందీ గ్రంథాలు చాలా తక్కువ. అందువలన దక్షిణదేశ విద్యార్థులు పరిశోధనకు ఉత్తరదేశం వెళ్ళవలసి వస్తున్నది. అక్కడగూడా పరిశోధనకు అనువైన పుస్తకాలు ముఖ్యంగా తులనాత్మక సాహిత్య పరిశోధనకు సంబంధించి లభ్యంగావడం లేదు. భారతప్రభుత్వం గూడా ఈ విషయాన్ని గ్రహించింది. విద్యార్థులు భారతప్రభుత్వానికి విన్నవం పంపించారుగూడా. భారతప్రభుత్వం ఆ గ్రంథాలయ నిర్మాణ బాధ్యతను దక్షిణ భారత హిందీ ప్రచార సభకు అప్పగించింది. మద్రాసు సభ ఆవరణలో గ్రంథాలయ భవనం కోటి రూపాయల ఖర్చుతో నిర్మించబడింది. ఖర్చులో 60 శాతం భారత ప్రభుత్వం సమకూర్చింది. 40 శాతం సభ భరించింది. కొన్ని ప్రాంతీయ ప్రభుత్వాలుగూడా కొంత ఆర్థిక సహాయం అందజేసినవి. గ్రంథాలయం ప్రారంభమయింది. పుస్తక సేకరణ విరివిగా జరగవలసి వున్నది. తులనాత్మక సాహిత్య పరిశోధన ముఖ్యలక్ష్యం గనుక అందుకు ఉపకరించు దక్షిణదేశ భాషా గ్రంథాలను గూడా సేకరించవలసి వున్నది. అమృతోత్సవ నిధినుండి కొంతభాగం ఇందుకు వెచ్చింపబడగలదు. హిందీ భాషాభిమానులూ, పరిశోధనా ప్రియులూ, దక్షిణదేశ ప్రభుత్వాలూ ఈ కృషికి దోహదం చేయగలవని ఆశిస్తున్నాము.

సాహిత్యవీథి

కన్యాశుల్కం - పూటకూళ్ళమ్మ

డా॥ సి. గోవిందరాజు

ప్రాచీనసాహిత్యంలో పూటకూళ్ళమ్మ పాత్ర కనిపిస్తుంది. కాని కవులంతా ఆమెను వృత్తిపరం గానే చూశారు. వారంతా అనామికలు. కవుల్లో కూడ ఈ పాత్రపట్ల భిన్నదృక్పథాలు కనిపిస్తు న్నాయి. క్రీడాభిరామంలో ఈ వృత్తి ప్రశంసించ బడింది. రాయలకాలంలో ఆక్షేపించబడింది. ప్రాచీన కవులెవరూ ఆమె వ్యక్తిగత జీవితాన్ని స్పృశించ లేదు. పైపెచ్చు వారికి పుణ్యం లభించదని తీర్మా నించారుకూడ. ఆ స్త్రీలపట్ల ఆ వృత్తిపట్ల చులకన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఆముక్తమాల్య దలో "అక్కలవాడనలచ కూళ్ళమెక్కి" క్రీడాభి రామంలో పూటకూళ్ళింటికి పొయ్యేటప్పుడు "అక్కలవాడకు పోదమన్న" అనే ప్రస్తావనను బట్టి వీరిని పేర్లతోగాక "వంటలక్కలు" అని పిలిచేవారని తెలుస్తుంది

పూటకూళ్ళపెట్టి జీవించే ఆచారం మనకు కాకతీయుల కాలంనుంచి కనిపిస్తుంది. భద్ర పాలుని నీతిసార ముక్తావళి నూటనలభై పద్యంలో 'వట్టము లంచముంకువయు, వైద్యము, వేశ్యయు, జూటకూలియున్ చేపట్టున నబ్బు'' అని వున్నది. మన ప్రాచీనులు అన్నం అమ్మడం నీచ మన్నారు. నగరాలు వెలసినచోట పూటకూళ్ళు తప్పక ఏర్పడ తాయి. ఆంధ్రప్రాంతంలో ఓరుగల్లుమహానగరంగా రూపొందడంబట్టి పూటకూళ్ళు కూడ అందునెలకొని వుంటాయి. ఈ అంశాన్ని వల్లభరాయడు క్రీడాభి రామంలో

> సంధి విగ్రహయానాది సంఘటనల
> బంధకీ జారులకు రాయబారి యగుచు
> పట్టణంబున నిత్యంబు పగలు రేలు
> పూటకూటింట వర్తించు పుష్పశరుడు (157)

అనివరించాడు.

ఒక్కరూక యిస్తే పూటకూటింటిలో దొరికే పదార్థాలు—

> "కప్పుర భోగివంటకము కమ్మని గోధుమ
> పిండి వంటయున్

ఎస్.వి.యు.పి.జి. సెంటర్, కర్నూల్-518001.

కుప్పైన పంకవారయును గొత్తగ గాచిన
యాలకే యా పెక
ర్పూరపు గొమ్మనల్లంటి వంక్తకు నాకును
నైట నంజులన్
కప్పురతోడ గ్రాంజెరు - లక్ష్మణ ఇజ్జలి
యిండి దక్కున్' (166)

పూటకూళ్ళలో 'ఆహార విహారాలు'వారికేవని క్రీడాభిరామ గ్రంథాన్ని బట్టి తెలుస్తుంది.

విజయనగరంలో పూటకూళ్ళు సమృద్ధిగా వుండేవి. పూటకూళ్ళింటివారు డబ్బు సంపాదనార్థం కత్తిభోజనం పెట్టి పాసిన వంటకాల్ని తగినకు వాటిలో కలిపి, కాసునెయ్యి తెచ్చి వడ్డించేవారు ఎక్కువగా చేసేవారు. 'పూటకూళ్ళది పుణ్యాము నకు కొరిందకవడం బట్టి పేరంతా స్త్రీలవి, వితంతువులవి, బ్రాహ్మణులవి తెలుస్తుంది.

కన్యాశుల్కంలో ఈ పాత్ర వ్యక్తిపరంగా కాక సజీవమూర్తిగా చిత్రించబడింది. కన్యాశుల్కం మలికూర్పు జయంతి పబ్లికేషన్స్—విజయవాడ–2 ప్రచురణ–34వ పుటలో నాటకంలో 'పాత్రములు' జాబితా యిచ్చారు. అందులో పూటకూళ్ళమ్మ పాత్రను పేర్కొనలేదు. చిన్న చిన్న పాత్రలు పన్నెండింటిని పేర్కొని యితర పాత్రములు అని వదిలేశారు. వాటిలో పూటకూళ్ళమ్మ ఒకతె.

"కన్యాశుల్కం తొలి మలి కూర్పుల తులనాత్మక పరిశీలన" అన్న ఒక సిద్ధాంత గ్రంథంలో నరాల వీరయ్యగారు ఈ పాత్రను ప్రస్తావించలేదు.

శ్రీశ్రీ ప్రచురించిన గురజాడ రచనల్లో స్త్రీ వ్యక్తులు అనే వ్యాసంలో ఈ పాత్ర ప్రస్తావించబడిందో లేదో పరిశీలించవలసి వుంది.

౨.

ప్రథమాంకం గిరీశం స్వగతంలో పూటకూళ్ళమ్మ ప్రస్తావన ప్రారంభం అవుతుంది.

గిరీశం నంటలో పాటలు కొని పెడతానని నెల రోజుల కిందట ఒక వైరాపాటలు పట్టుకెళ్ళి దాన్నిండ్లు పందబర్చు పెడతాడు. అటాక ఉదయం పూటకూళ్ళమ్మకి అతనికి యుద్ధమైపోతుంది. గిరీశానికి ఆమెకు బుర్ర బద్దలు కొడదామనిపిస్తుంది. కోపం వస్తుంది. గాని పూర్వులు చెప్పినట్లు ఏ పెన్సు వుండే దేశానికి లోకంలో నెగ్గలేం అని పూరుకొంటాడు. కాని గిరీశం భాషలో చెప్పాలంటే యెవడో ఒక్వొర్త్ కైనా చెప్పి వుండటం చేత ఆమె డాన్సింగర్లు మాట అబోకి కట్టిపెట్టుంది. ఉదయం దాకా ఆలోచిస్తే యిటుపైని అనుకుపెట్టేటట్టు కాదు ఆని గిరీశానికి అర్థమైపోయింది.

రెండవ రంగం (స్థలం)లో Parting visit Scene లో గిరీశం తనకు సెపాయిబ్ ఉద్యోగం లభించిందని తనతో హైదరాబాదు రమ్మని అడుగుతాడు.

మధురవాణి తప్పించుకుంటూ 'నేనెందుకు? పూటకూళ్ళమ్మను తీసుకొని వెళ్ళండి' అంటుంది.

గిరీశం నిర్ఘాంతపోయి 'పూటకూళ్ళమ్మ యేమయినా పెంట పెడుతూందా యేమిటి?' అని అడుగుతాడు.

'మీకే తెలియాలి' అంటుంది మధురవాణి.

పూటకూళ్ళమ్మ తనమీద చాడీలు చెప్పలేదని మాటల్లో గ్రహించిన గిరీశం 'ఇలాంటి దుర్మార్గపు మాతలు ఆ యిల్లాలి చెవిన పడితే చాలు వేదిస్తుంది. ఆ పాపమంతా నన్ను చుట్టుకుంటుంది. ఆమె యెంత పతివ్రత యెంత యోగ్యురాలు' అంటాడు పైగా

'పరువయిన ఆడది నీ యింటి కెందుకు వస్తుంది' అంటాడు గిరీశం

'వెధవ [illegible] పెళ్ళికి [illegible] మాట ఈనాటికి విన్నాను' అంటు [illegible] గిరీశం 'హానీ... [illegible]డు. [illegible] మొహక్లేక పోయినా ఆమెను వెధవనడానికి [illegible] అంటాడు.

అవతలి స్త్రీ ఎంత గొప్పదయినా [illegible] శారీరకంగా లొంగిపోయాక [illegible] ఆమె మీద చులకన భావం ఏర్పడుతుంది. [illegible] పొరపాటుగా [illegible] కూడా గిరీశం 'దానికి' అనబోయి ఆమెను [illegible] సవరించు కొంటున్నాడు.

'[illegible] వెధవలా [illegible] అవుతుంది' అని మధురవాణి [illegible]

'[illegible] రహస్యం చెప్పి [illegible] రంజింపచేద్దామని గిరీశం [illegible] నాన్సెన్స్ [illegible] దాని నిజమేమి టంటే పూటకూళ్ళమ్మ [illegible] వేసే రోజుల్లో ఒక [illegible] పుస్తె కట్టబోతుంటేనో కట్టిన క్షణంలోనో [illegible] పెళ్ళి పీటల మీదనే గతుక్కుమన్నాడు. అప్పుడు పెళ్ళి అయినట్టా? కానట్టా? [illegible] ఏర్పడింది. కొందరు పుస్తె కట్టాడన్నారు, కొందరు కట్టలేదన్నారు. పిల్ల తండ్రి పెళ్ళికొడుకు వారసుల మీద దావా తెచ్చాడు. పురోహితుడు వాళ్ళ దగ్గిర లంచం పుచ్చుకొని పుస్తెకట్టలేదని సాక్ష్యమిచ్చాక [illegible] కేసు పోయింది. 'మరి దాన్నెవరూ పెళ్ళాడారుకాదు అని చెబుతాడు.

అయితే మరి [illegible] మధుర వాణి [illegible] చూడకుంది.

గిరీశం రహస్యాను [illegible] చెప్పి వుండవచ్చు. ఆమె గతంలోని [illegible] చూస్తే [illegible] పోవచ్చు. [illegible] ఆమె కథ అంతరంగం [illegible]

[illegible] కోసం ఆడపిల్లల్ని అమ్మడం, భర్త చనిపోయాక ఆ పిల్లను [illegible] వారసులు [illegible] ఆస్తి కలుపు కోవటం [illegible] 'దాన్ని ఎవరూ పెళ్ళాడారు కాదు [illegible] గిరీశం. [illegible] సంస్కర్తలకు తప్పలేదు. ఈ కథను [illegible] వేస్తుంది.

నాటకాన్ని చూస్తున్న ప్రేక్షకులు [illegible] పూటకూళ్ళమ్మను గురించి [illegible] చూసివుంటారు. [illegible] Slow movement camera లో సజీవంగా వర్ణించారు. [illegible] మధురవాణి [illegible] ఎలా చిత్రిక పట్టిందో చూడండి.

[illegible] 'ఉప్పు' [illegible] వినిపిస్తుంది.

గిరీశం [illegible] ''[illegible] తియొద్దు [illegible] కరుస్తుంది'' [illegible]

''[illegible] మధురవాణి.

'[illegible]'' అంటాడు [illegible]

''[illegible] వస్తూంది'' [illegible] మధురవాణి

''[illegible] గిరీశం.

''ఆ వయ్యారం చూస్తే మీ పతివ్రతత్వం కనిపిస్తుంది.'' అనే మధురవాణి హాస్య వ్యంగ్య వ్యాఖ్య ఈ దృశ్యానికి కొనమెరుపు.

గిరీశం మంచం కిందికి దూరుతాడు. కొంత సంభాషణ జరిగాక రామప్పంతుల్ని తప్పించుకొని తాను గోడవైపు చేరతాడు.

గిరీశం వునికిని చెప్పేస్తాడు రామప్పంతులు.

''ఆ వెధవ కూడా వున్నాడూ మంచంకింద, కుక్కా పైకిరా'' అంటుంది పూటకూళ్ళమ్మ.

''వెర్రప్పా! మంచంకిందికి రా వెర్రివాడల గొడతాను'' అంటాడు.

''అప్పన్రిటా వెధవాసీకు? నీకు భయపడతా ననుకున్నావా యేవిటి? నీ సాని ముండ యెలా అడ్డుకుంటుందో చూస్తాను'' అంటూ ఒక వేపు మంచం కిందికి దూరుతుంది. మరియొక వేపు నుంచి గిరీశం పైకి వచ్చి రామప్పంతులు నెత్తి చరచి, లఘువేసి పెరటివైపు పరిగెత్తిపోతాడు.

గిరీశం తెగిన గాలిపటంలా గాలికి కొట్టుక వచ్చి విజయనగరం చేరాడు. పూటకూళ్ళమ్మ అనే చెట్టుకు అదృష్టవశాత్తు తగులుకొన్నాడు. వితంతువు వయసులో వుంది. సొగసరి అయివుండవచ్చు. రసికుడైన గిరీశం తన లెక్చర్లతో ఆ అమాయ కురాల్ని బుట్టలోవేసికొని వుంటాడు. ఈ విషయం నాటకంలో ఎక్కడాలేదు. నాటకం చూసిన ప్రేక్షకు డికి నాటకం శిల్పం ద్వారా ఈ విషయం అర్థ మవుతుంది. మగదక్షతలేని పూట కూళ్ళమ్మ బెంగాలీ బాబులా వుండే గిరీశాన్ని అభిమానించి చేరదీసింది. కూడు పెట్టింది. ఆశ్రయం యిచ్చింది. ఎన్నో సొమ్ములు డబ్బులాగేసినా అభిమానంతో సహించింది. మధురవాణి కంటె ముందు గిరీశం పూటకూళ్ళమ్మనే చేరదీశాడు. 'మధురవాణి వేశ్య. ప్రౌఢ. డబ్బులేనివే దగ్గరికి చేరనివ్వదు; పూట కూళ్ళమ్మకు స్వతంత్రంగా జీవించగల స్తోమత వుండేది. డబ్బుకోసం గిరీశాన్ని కోరలేదు. మగదక్షత కోసం కోరుకొంది. మధురవాణితో గిరీశానికి సంబంధం వుందని తెలిసిపోయాక ఆ ప్రేమంతా ఆవిరి అయ్యింది. వైరెక్కింది. చీపురుకట్టతో బుద్ధి చెప్పాలని ప్రయత్నించింది. దెబ్బతగలక పోయినా ఆమె సత్తా ఏమిటో గిరీశం గ్రహించే వుంటాడు. ఈ విషయం చతుర్థాంకంలో స్పష్టమ వుతుంది.

పూటకూళ్ళమ్మ యిచ్చిన యిరవై రూపా యలు ఏమైనవి? గిరీశం డాన్సింగ్‌గర్ల్ క్రింద ఖర్చు పెట్టినట్టు స్వగతిస్తాడు. ఈ డాన్సింగ్ గర్ల్ ఎవరు. మధురవాణే? వాడు నీకు యిచ్చిన యిరవై రూపాయలు 'యిచ్చేయి'అంటుంది. పూటకూళ్ళమ్మ. 'ఎవడికిచ్చావో వాడినే అడగవమ్మ' అంటుంది మధురవాణి

మధురవాణి కంటిచూపుతో మంచం కింద వుండే గిరీశాన్ని చూపడం దేనికి? గిరీశం దగుల్బాజీ, లుచ్చా. అంతస్థాయికి మధురవాణి ఎల్లో కూడ దిగజారలేదు. వాడికి సరైన గుణపాఠం చెప్పగల 'భాషా పరిజ్ఞానం' ఆమెకులేదు. తగిన శాస్తిచేయాలని గిరీశాన్ని చూపుతూ సైగ చేస్తుంది, తెలివిగల గిరీశం తప్పించుకొని రామప్పంతుల్ని దెబ్బలకు బలిచేస్తాడు.

మనస్సు విరిగినప్పటి నుంచి పూటకూళ్ళమ్మ భావ మారినట్టుంది. గిరీశాన్ని 'వాడు' 'వెధవ' అంటుంది. అంతేకాక కుక్కా పైకిరా? అంటుంది,

కాని కుక్క విశ్వాసం గల జంతువుగా ప్రసిద్ధి, కుక్కతో ఎందుకు పోల్చడం? గిరీశం యొక్క నీచత్వాన్ని ప్రదర్శించటానికే. మధురవాణి చతుర్థాంకంలో కూడ గిరీశంగారు అని సంబోధించడం చూడొచ్చు.

మంచం కింద దాక్కొన్న గిరీశం పరిస్థితి యిరకాటంలో పడింది. బయిటికి వస్తే చీపురు దెబ్బలు తప్పవు రాకుండా ఎంతసేపు వుండగలడు. మెట్టు దగ్గర బండి నిలబెట్టి 'గురువుగారి' రాకకోసం ప్రియశిష్యుడు వెంకటేశం ఎదురు చూస్తుంటాడు. బండి వాడికి తగిన సమాధానం చెప్పలేక బహుశ వెంకటేశం అవస్థలు పడుతూ వుండివుండవచ్చు.

పూటకూళ్ళమ్మ కోపంలో వుంది. దుర్భరమైన మానసిక పరిస్థితిలో వున్నవారికి విచక్షణ లోపిస్తుంది. దాన్ని ఎన్‌క్యాష్ చేసుకోవటంబాడు గిరీశం, అందుకే "పెర్రప్పా: మంచం కిందికిరా: వెర్రి వదలగొడతాను" అంటాడు గిరీశం, కవచంలా అడ్డుతున్న రామప్పపంతులు పైకి లేచివచ్చాడు.

సున్నితమైన చోట ఆమెకు దెబ్బతగిలింది. అప్పన్నిట్టా వెధవా నీకు? నీకు భయపడతా ననుకున్నావా యేవిటి? నీసాని ముండ ఎలా అడ్డు కుంటుందో చూస్తాను అంటు ఒకవేపు నుంచి మంచం కిందికి మాచితుంది. గిరీశం వుపాయం పారింది. మరో వైపునుంచి పైకి వచ్చి రామప్పంతుల్ని పెద్దేల్మని నెత్తిచరచి పెరటి వైపునుండి పరుగెత్తి పోతాడు.

మధురవాణి-పూటకూళ్ళమ్మ

వల్లెవాటులో చీపురుకట్టని దాచి పూటకూళ్ళమ్మ మధురవాణి పడకగదిలోకి ప్రవేశిస్తుంది.

"మీరన్న మనిషి యిక్కడ లేరంటే చెప్పిని పెట్టక గదా" అని మధురవాణి ఆమెను నిలువరించాలని ప్రయత్నిస్తుంది.

"నీయింట్లో జొరబడ్డాడని వీదిలో వాళ్ళు చెబితే నీమాట నమ్మితానా ఏమిటి? ఆవెధవ వుంటే నాకేం కావాలి. ఉండకుంటే నాకేం కావాలి? వాడు నీకిచ్చిన యిరవై రూపాయలు యిచ్చేయ్ అంటుంది.

"ఎవడికిచ్చావో వాణ్ణే అడిగవమ్మా!" అంటుంది మధురవాణి.

"వెధవ కనబడితే సిగపాయ దీసి చీపురు కట్టతో మొత్తుదును, యెక్కడ దాదావేమిటి?" అని అడుగుతుంది.

తనకు దాచవల్సిన ఖర్మలేదని మధురవాణి కంటితో మంచం కింద చూపుతుంది.

"మంచంకింద దాగాడేమో!" అని పూటకూళ్ళమ్మ మంచంకిందకు వంగి "నీ పరుపు బుగ్గయినట్లే వుంది లేచిరా" అంటూ చీపురుకట్ట తిరగేసి రామప్పపంతులును కొడుతుంది.

"ఆయన్నెందుకు కొట్టావు? నాయింటి కొచ్చి యేవిటి రవ్వ" అంటుంది మధురవాణి.

"అయితే మంచం కిందెందుకు దూరాడు? అంటుంది" పూటకూళ్ళమ్మ.

"నీకెందుకా ఘోష అదో సరసం" అంటుంది మధురవాణి.

"ఇదో చీపురుకట్ట సరసం" అంటుంది పూటకూళ్ళమ్మ.

రామప్పంతులు ఆ కోపంలో పోవడంవల్ల ఆమెను కొట్టకుండా వదిలేశానని బాధపడతాడు. దానికి 'జీవ్ ఫర్ టూట్' [illegible] అని ఎద్దేవా చేస్తుంది పూటకూళ్ళమ్మ.

రామప్పంతులు మధురవాణికి గిరీశం పూటకూళ్ళమ్మను వుంచుకున్నాడని వార్త చేరవేస్తాడు. ఆమెకు గిరీశం మీద [illegible] పోతుంది. హైదరాబాదుకు ఆమెను తీసుకొని వెళ్ళమంటుంది. వెధవముండను పతివ్రత అని ప్రేమించావని ఎదురు ప్రశ్న వేస్తుంది. 'శస్త్రా'నికి అయితే సరి మీకు తప్పులేదే? అని నిష్ఠూరమాడుతుంది, ఆమెకు మంచం కింద గిరీశం వున్నట్టు సైగ చేసి చెప్తుంది. చతుర్థాశ్రమంలో గిరీశం పెళ్ళి కాగానే వుండటానికి పూటకూళ్ళమ్మను ఒంటరిగా పంపమని దొడ్డ సలహా యిస్తుంది.

మధురవాణికి పూటకూళ్ళమ్మమీద స్త్రీ సహజమైన ఈర్ష్య వుంది. అయితే గిరీశం చెప్పి పొగిడింది. పతివ్రత అని పొగడితే సహించలేక పోయింది. 'శస్త్రా'నికి చెప్పితే నమ్మలేము. అయితే మీరే దిక్కయ్యారని నిష్ఠూర మాడుతుంది. ఆమెకు నోరు దురుసని మధురవాణికి తెలుసు. గిరీశానికి బుద్ధిచెప్పి నిక్కడున్నాడో చూపించింది. ఎవ్వరి పెళ్ళికి ఆమెను ఒంటరిగా పంపమంది. గిరీశం మామూలు మాటలతో లొంగే రకంగాదు. ఇలాంటి ఘటమైతేగాని లొంగడని ఆమెకు తెలుసు. ఆమెను పతివ్రత అని ఏ నోటితో గిరీశం పొగిడాడో ఆ గిరీశాన్ని 'వెధవ' [illegible] అని తిట్టించి ఆ పతివ్రత చేత చీపురుతో సత్కారపూజ చేయించింది.

రామప్పంతులు — పూటకూళ్ళమ్మ

''ఓర్నాయనా నన్నొట్టికొడతావే దండుముండా'' అని రామప్పంతులు మంచం కిందినుంచి పైకివచ్చి చీపు తప్పుకుంటాడు.

రామప్పంతులు చీపు తప్పించుకొంటూ ఇదేంగ జగ్గా ఆపదానికై పోయింనే. చేతులెవి చంపేసి పోదువు. నీ రంకుమొగుణ్ణి కొట్టక నన్నెందుకు కొట్టావే ముండా? అందుకా నన్ను మంచంకు తోసి తాను గోడపక్క దాక్కున్నాడూ? అంటాడు.

మధురవాణి అనుకున్నట్లే తర్వాత రామప్పంతులు ''ఆ మంచం కిందనుంచి రాదేం? చీపురుకట్ట లాక్కో'' అంటాడు.

'పదేళ్ళంటే పత్తాయింపి చూస్తున్నాను. నీ మొగతనం మేడెసినట్టే వుంది' అని పూటకూళ్ళమ్మ పైకి రావడంతో ప్రథమాంకం ముగుస్తుంది.

పూటకూళ్ళమ్మను గిరీశం వుంచుకొన్న విషయం తెలిసి మధురవాణి పడకను విడిచి, తనతో లేవదీసుకుపోవాలనుకొన్నాడు రామప్పంతులు. వాడింతుక్కున నాకు పూటకూళ్ళమ్మ వుంచుకోవడం కూడానా. పూటకూళ్ళమ్మే నాజూకుగా వుంచుకొని యింత గంజిపోస్తోంది' అని అంటాడు. ఇది అక్షర సత్యం. డబ్బుకోసం మధురవాణిలా పూటకూళ్ళమ్మ గిరీశాన్ని చేరదీయలేదు. వుంచుకొని పోషిస్తూంది.

చతుర్థాశ్రమంతో లబ్ధావధాన్ల పెండ్లికి గిరీశం వస్తాడేమోనని రామప్పంతులు భయపడుతుంటే పూటకూళ్ళమ్మని వదిలిపెట్టమని మధురవాణి సలహాయిస్తుంది. 'ఆ గిరీశంగాడు నన్నూ నిన్ను కూడా తెలియగట్టే ఉంటాడేమో' అనే అనుమానం వ్యక్తం చేస్తాడు రామప్పంతులు. 'ఆ భయం మీకక్కరలేదు. పూటకూళ్ళమ్మ రావద్దంటే గిరీశంగాడు ప్రాణాలు తెచ్చుకు పరిగెత్తుతాడు'. ఆమె నోరు మహాచెడ్డది అంటుంది మధురవాణి. ఆమె నోరేకాదు చెయ్యికూడా చెడ్డదే. దాని దెబ్బ నీకేం తెలుసును? అంటూ దొడ్డ సలహా యిచ్చినందుకు మధురవాణిని ముద్దుపెట్టుకొంటాడు రామప్పంతులు.

గిరీశం కంటె పూటకూళ్ళమ్మ ఆర్థిక సంపాదనపైన రామప్పంతులుకు గౌరవం ఎక్కువ. దందుముండ, రండకుముండ, ముండా అని తిడతాడు. దీన్నిబట్టి రామప్పంతులుకు ఆమె పట్ల తేలికైన అభిప్రాయం వున్నట్లు తెలుస్తుంది. ఆమె చేతిలోంచి చీపురుకట్ట లాక్కొనే పాటి గుండెలుకు ధైర్యం చాల్లేదు దాని దెబ్బ సంగతి తెలుసు అంటాడు. మధురవాణితో గిరీశాన్ని తాను నేరుగా ఎదిరించ లేదు. అందుకే పూటకూళ్ళమ్మ అస్త్రాన్ని ప్రయోగించగలవాడు.

కవిదృష్టిలో పూటకూళ్ళమ్మ

పూటకూళ్ళమ్మ పాత్ర లేకపోయివుంటే గిరీశం విజయపరంపర అలా త్వరగా వదలిపోయే వాడుకాదు. స్థూలదృష్టితో చూస్తే గురజాడవారు హాస్యరసపోషణ కోసం ఈ పాత్రను సృష్టించినట్టు కనిపిస్తుంది. గిరీశంలాంటి 'సంస్కర్తలను' యిలాంటి ఆడవాళ్ళైతే సరైయిన సమాధానం చెప్పగలుగుతారు. నోటిమరును చేయిదుడుకు వుంటేగాని అది సాధ్యంకాదు. పూటకూళ్ళమ్మ యింటికి రకరకాల మనిషులు వస్తుంటారు ఎలాంటి వారిపట్ల ఎలా ప్రవర్తించాలో జీవితం ఆమెకు నేర్పిస్తుంటుంది. ఒకసారి మోసపోయినా వెంటనే కోలుకుంటాదు.

పూటకూళ్ళమ్మకు పేరు పెట్టబడలేదు. అలాంటి వాళ్ళని పేరున్నా కూడా ఆ పేరుతో పిలువరు. వారి వృత్తిని బట్టి పిలుస్తారు. సామాజికంగా అభద్రతా భావమున్న అలాంటి స్త్రీలను గిరీశంలాంటి దగుల్బాజీలు సునాయసంగా మోసం చేస్తారు. సముద్రంలో కొట్టుకొని పోతున్న వాడికి చిన్నపుల్ల ఆధారం దొరికినా చాలు దాన్నే ఆసరా చేసుకొంటాడు సరిగ్గా పూటకూళ్ళమ్మ పరిస్థితి యిదే. గిరీశాన్ని నమ్మి మోసపోయింది. నిజం తెలిసి ఉగ్రకాళి అయింది. ఆమె అనాగరిక ప్రవర్తన వెనక వుండే దైన్యం సహృదయులను కంటతడి పెట్టిస్తుంది.

అగ్రవర్ణానికి బాలవైధవ్యానికి చెందిన పూటకూళ్ళమ్మ పాత్ర హాస్యం వెనక అంతులేని విషాదం వుంది. హాస్యంతో పాటు గంభీర విషాదాన్ని అంతర్లీనంగా చూపగలిగినట్లే ఈ పాత్రను నడిపించడంలో ప్రాముఖ్యం చేకూర్చగలదు.

చంద్రరేఖా విలాపం- తొలి వికట ప్రబంధం

డా॥ వెలుదండ నిత్యానందరావు

పేరడీకి ఒక నిర్దిష్టమైన ఆకృతి, విశ్వరూపం కూచిమంచి జగ్గకవి (1700-1760) రచించిన 'చంద్రరేఖా విలాపము'లో కనిపిస్తుంది. ఈ రచనకు కవి స్వార్థమే హేతువు కావచ్చు. చింతలపాటి నీలాద్రిరాజు అనే జమీందారు చేసిన వంచన వల్ల జగ్గకవి ఆగ్రహోదగ్రుడై చంద్రరేఖా విలాపం వెలువరించాడని చెప్తారు. మొట్టమొదటి పద్యం మొదలుకొని చిట్ట చివరి పద్యం వరకు ప్రబంధ ధోరణికి చేసిన హాస్యానుకరణమే ఈ కావ్యం.

ఎంతో ఆశతో రచించిన కవికి 'నిరసన' యే సంస్కారమైతే, ఛీకొట్టడమే ప్రశంసలైతే మనస్సు కుతకుత ఉడకక తప్పదు. వికటించిన ప్రతిభకు లక్ష్యం వెలువడక తప్పదు. ఆ మహావేశంలో కొన్ని బూతులు, మరికొన్ని అసభ్యాలు దొర్లడం సహజం- అది మానవ బలహీనత.

ఒక విద్వాంసుని ప్రతిభ వికటిస్తే, హృదయం ఆక్రోశిస్తే ఎలాంటి కావ్యం అవతరించగలదో తెలుసుకోవడానికి తెలుగులోనున్న ప్రబల సాక్ష్యం ఈ కావ్యం. గుంటూరు శేషేంద్రశర్మ గారన్నట్లు 'హాస్యరసాన్ని గౌరవించి అరసాన్ని ప్రధానంగా స్వీకరించి; సంప్రదాయ సముద్ధితమయిన శృంగార రసాన్ని ఆభాసంచేసి జంకూ గొంకూ లేకుండా ఒక కావ్యాన్నే వ్రాసి పడేసిన హాస్యరస వీరుడు కూచిమంచి జగ్గకవి ఒక్కడే ఉన్నాడు.'

చంద్రరేఖా విలాపంలో కవిసమయాల్లో వికటత్వం, ఉపమానాల్లో మార్పు; నాయికల లక్షణాల్లో విపరీతరీతి, వర్ణనల్లో వ్యత్యస్తం, భావంలో తలతిరుగుడు, గమనంలో తలకిందులు, అనూచాన ధోరణి అంటే మంట. ప్రబంధ బంధాలు తెంచి వేత, అపహాస్య రసపోషణ అడుగడుగునా గోచరిస్తాయి. కావ్యాది మొదలు కావ్యాంతం వరకు, సాయకాభ్యుదయం మొదలుకొని నాయికా సందర్శనం, విరహవేదన కళ్యాణాంతంవరకు సమస్తం అస్తవ్యస్తమే. హాస్యరసలక్ష్మి కెత్తిన విజయకేతనం చంద్రరేఖా విలాపం.

అవతారిక :-

ఇష్టదేవతాస్తుతి, కృతిపతి వైభవ వర్ణన, కావ్యస్వీకర్త కావ్యకర్తను సంభావించడం, ప్రతిభను కీర్తించడం, గ్రంథరచనకు తాంబూలమివ్వడం, షష్ఠ్యంతాలు ఇత్యాది కావ్యావతారికాం

మహిళా విశ్వవిద్యాలయం, కోఠీ, హైదరాబాదు-500 195

కాలన్నింటిని జగ్గకవి విలోమమార్గంలో విడంబించాడు.

కృత్యాదిపద్యం సాధారణంగా కృతిభర్తకు శుభంజగుగాక అని సాగుతుంది. మంగళాదీని 'ఆనేది భారతీయ సంప్రదాయం. కావ్యరచనకు ప్రేరకుడైన గ్రంథ గ్రహీత చల్లగా ఉండేనే రచన పూర్తవుతుంది. కావ్యాది పద్యంలో పొరపాటున కూడ ఫలానవాడికి శత్రువైనవాడు, ఫలాన వాడిని చంపినవాడు (కంసారి, కంసాంతకుడు); లాంటి ప్రయోగాలు రాగూడదు. వృత్త్యర్థాల రీత్యా కోవతాపాలు వ్యక్తం చేయ కూడదు. వీలయినంత ప్రసన్నమధురంగా కావ్యాది పద్య రచన సాగాలి.

శ్రీకంఠుండు, భుజంగభూషణుడు. భస్మీ
భూత పంచాస్త్రుండ
కాస్తోటోప బలప్రతాపపుర రక్షోదక్ష
సంశిక్షణుం
దాశాశోజ్జ్వల కేశపాశుడు, త్రిశూలాంకుండు
రుద్రుండుతా
వీకం జింతలపాటి నీల నృపతిన్ వీక్షించు
నేత్రత్రయిన్ (1–1)

ఇది ఈ విలాసకృతికి శ్రీకారం చుట్టుతూ రాయబడిన పద్యం. ఇటువంటి పద్యం పూర్వకావ్యాలందు కాగడాపెట్టి వెతికినా కానరాదు. పూర్వ కావ్యాల అవతారికలన్నీ కృతికర్త, కృతిభర్తలమధ్య విలసిల్లిన సత్సంబంధాల కారణంగా రచింపబడ్డాయి. ఇదిమాత్రం జగ్గకవి. నీలాద్రిరాజుల నడుమ పొడసూపిన ద్వేషాసూయలు, వైరుధ్యాలు మూలంగా వెలువడింది. రుద్రుడు తన అగ్నినేత్రంతో కృతిభర్తను నిర్మూలించుగాక అని చెప్పడం వికటత్వం.

'శ్రీమజ్జగన్నాథ దేవ కరుణాకటాక్ష వీక్షణానుక్షణ సంలబ్ధ సరసకవితా విచిత్రుడైనవాడూ, పరమ విష్ణుభక్తుడూ అయిన జగ్గకవి మొదటి పద్యంలో శివస్తుతి గావించడం అసలు సిసలయిన వికటత్వం.

నలుమూలలకు, పాకిన నీలాద్రిరాజు అపకీర్తి నలువులను, అనునిత్యం వెల్లువలయిపాగిన అతని పిసినారితనాన్ని నలుగురిలో నవ్వులపాలయిన అతని పందతనపు చిందులను, సిగ్గువిడిచి కొనసాగిన అతని జారవిహారాలను, చంద్రరేఖా త్రికరణ సుఖస్పర్శతో అబ్బిన సుఖరోగ పరంపరా విలసనాన్ని కృతిభర్త వైభవాన్ని ప్రశంసించవలసిన సమయంలో పేర్కొనడం కావ్యస్వీకర్త ఎడల కవికి ఉన్న ఏహ్యభావానికి దర్పణం.

'దుర్గుణాఢ్యుండును, సత్వావలక్షణుండును, బాలరండా సమాకర్షణ కుతూహలుండు......' అని వచనంలో నీలాద్రిరాజును ప్రస్తావించడం మొదలైనదంతా ప్రబంధ పద్ధతికి విపర్యయమే.

సాధారణంగా షష్ఠ్యంతాలు కృతిపతిపై ప్రశంసల పూలజల్లు కురిపిస్తాయి. కాని ఈ షష్ఠ్యంతాలు కవి క్రోధాగ్ని కీలలకు ప్రతిరూపాలయి నీలాద్రి నెత్తిపై నిప్పులు కక్కుతున్నాయి.

క్రూరునకు, సాధుబాధా
చారునకున్, యోనిపాన సరశీలునకున్
జారునకు విప్రతతి ధన
చోరునకున్, బుద్ధిహీన శుభరహితునకున్
1–37

అతిమూఢ శీలునకును, సం
తత మృగయాశీలునకును, దాసవనితా
వితతరతిలోలునకు, ఘన
పతితకు జనపాలునకును బతయాళునకున్
1–39

షష్ఠ్యంతాలతో పరిచయమున్న పాఠకులకి ఈ పద్యాల్లోని వికృతత్వం సుబోధకమే.

'అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నా యొనర్పం బూనిన ...అని సాధారణంగా ఉండవలసినచోట అనభ్యుదయ పరంపరాభివృద్ధిగా నా యొనర్పం బూనిన—అని జగ్గకవి పేర్కొనడం కూడా వైపరీత్యమే.

మామూలుగా సంస్కృతాంధ్ర కావ్యాలు సూతుడు శౌనకాదిమునులకు నైమిశారణ్యంలో చెప్పినట్లు రచించడం కవిసమయం. కాని ఈకావ్యం శ్రీ శివ బ్రాహ్మణ వర్ణాంగ గణ్యుండగు వీరభద్ర భట్టారకేంద్రుడనక శ్రీమద్వైఖానసవంశోత్తుసంబగు, నంబి నరసింహాచార్య వర్యుండిట్లని చెప్పంబొడగె' అని పరస్పర విరుద్ధ శాఖీయులైన వైష్ణవ'నంబి'ని శైవ 'తంబి'ని కలపటం వికటత్వం. వేశ్యల ముచ్చట్లు చెప్పుకోవడానికి పరమశైవ, పరమ వైష్ణవులకయిన 'ఒద్దిక' కుదురుతుంది. తప్ప దైవ విషయాలకు కుదరదని అధిక్షేపించడం జగ్గకవి ఉద్దేశ్యం. ఆశ్వాసాద్యంత పద్యాలు సైతం ప్రబంధ మార్గానికి విలోమానుసరణమే.

ఇతివృత్త కల్పనం:

సాధారణంగా తెలుగు కావ్యాలు చాలమటుకు పౌరాణిక సంబంధమైనవి, కళ్యాణాంతమైనవి లేదా పతితులైన భక్తులు దైవసందర్శనంచే ముక్తులైనవి అని స్థూలంగా చెప్పవచ్చు.

ఈ 'హాస్యప్రబంధం' లో ధీరోదాత్తాది నాయకులు, అమిత పరాక్రమశాలులైన మహారాజులు, ముగ్ధనాయికలు లేరు. ఒక మామూలు జమీందారు ఒక యాగశాలలో ఒక వేశ్యనుచూసి మరులుకొనడం—పెళ్ళాడడం ఇతివృత్తం అంతే.

దీనిలోని కథాకల్పనం, సంఘటనం కూర్పు ప్రకృతి ప్రబంధ మర్యాదను అతిక్రమించేవే. సమాజంలో జీవించిన వ్యక్తులనే పాత్రలుగా గ్రహించి. కావ్య రచన చేసిన సాహసి జగ్గకవి.

బోయకొల్లావుపల్లిలో 'మాలపెద్ద' తవ్వించిన చెరువు వద్ద ఒక పెనుపాకలో అణిపిళ్ళ వెంకట శాస్త్రి కాపురముంటాడు. అయనకూ ఒక వేశ్యకూ మంచి దోస్తీ. వారిరువురికి పుట్టినబిడ్డ చంద్రరేఖ. చంద్రరేఖకు తగిన వరుణ్ణి సంపాదించడానికి వెంకటశాస్త్రి యాగం చేయ సంకల్పించాడు. 'మాలవాని చెరువు' వద్ద యాగం అనడమే హాస్యభాజనం. యాగ సందర్శకులకు అన్నదానం చేసి తృప్తిపరచడం శాస్త్రవిధి కాని

కొందఱ కొకింత కూడిడి
కొందఱకుం గూర లొసఁగి కొందఱకిడకే
దండన సేయుచు గెంటుచుఁ
గొందఱఁ దిట్టుచును వెళ్ళగొట్టుచుఁ గడకన్
1–64

పప్పులో ఉప్పుకలిపి, నేతిలో ఆముదం కలిపి లోభత్వం ప్రదర్శించడంలో అందరూ ఆకలితో లేచి శపిస్తూ వెళ్ళిపోతారు. యాగంపేరు చెప్పుకొని కొంతధనం దాచుకోవాలని వెంకటశాస్త్రి సంకల్పం. చతుర్విధపురుషార్థాలలో మోక్షంకోసం గాకుండ ధనంకోసం యాగాలను చేసేవారిని వెక్కిరించడం, ఈ కల్పనలోని ప్రయోజనం.

కావ్యనాయకుడైన చింతలపాటి నీలాద్రిరాజు యాగ సందర్శనం కోసం వచ్చేశాడు. వేటకు వెళ్ళి కన్నెను తోడు తెచ్చుకున్న రాజుల కథలు విన్నాం. కాని యాగశాలయే నాయికానాయకులకు ప్రథమ వీక్షణవేదిక కావడం జగ్గకవి కావ్యంలోనే కంటాం. గొగ్గిపండ్లతో, బారకట్టల బాహాలతో

వికక్రండికి చిత్తవిభ్రమ మొదవ చంద్రరేఖ ప్రవేశించింది. ఆ అపురూప సౌందర్య రాశియైన చంద్రరేఖను చూసి మోహపరవశుడయ్యాడు. నాయిక కూడ శీలాద్రిని చూసి కామోద్రిక్త అయింది. అనురాగోదయం, సౌకుమార్యం, లాలిత్యం సాధారణ ప్రబంధాలకు అతిసాధారణ లక్షణం. ఈ కట ప్రబంధానికి ఆ లక్షణాలు కూడవు. ఈ కోమలాంగి యింతికి నా తాపము తీరకూడదవలె [1–82] అని తొలిచూపులోనే నాయకుడు భావిస్తాడు. 'సింగారపు మదన వెఱ్ఱి దగుల్కొని జేయుదిన్నదో' యని నాయిక పలవరిస్తుంది.

విరహం అతిశయించింది. కల్లుతాగినవాని లాగ, నిప్పుతొక్కినకోతి రీతి, నడితలోదద్ద ఎలుక వలె శీలాద్రి అసురసురంటున్నాడు. ఇట్టి కథా కథనం భావవ్యక్తిత్వం జగ్గకవికే చెల్లు.

'నీవును నాకలె కాముకుడను వంచనచేసి విత్తమార్జింపవలె [2–24] అని వేశ్యమాత కూతురికి 'అనుష్ఠాన వేదాంతాన్ని' ప్రబోధిస్తుంది. నాయికా నాయకుల విరహవేదన అధికమై వారిరువురు ఇంతకుముందు ఎంతమందిని కూడింది స్మరించుకోవడం పాఠకులను గిలిగింతలు పెడుతుంది. ఇలా పూర్వ సంబంధాలు తలచుకోవడం పూర్వ ప్రబంధాలలో ఎక్కడా కనబడదు.

చంద్రరేఖ విరహవేదనను అనుంగు చెలికత్తెలు కాక కింకరులు, మగవారు వేశ్యామాతకు తెలిపారనడం జగ్గకవి చూపిన వైచిత్రి, ఎకట శిరోవేదనాలు కొనసాగుతాయి. చివరికి వెంకట శాస్త్రికి విషయం తెలుస్తుంది, ఆయన సంతోషానికి మేరలేక పోతుంది. కూతురును గాంచి

బాలరో: నీవు మిగుల సౌభాగ్యవతివి
యొక బాడుగువోవ సుదెయొ
దత్తముండు
దొరకె శీలాద్రిరాజునకు రిత్రిక్షణపుడు
నిన్ను గోరి పిలువనంపె, నేడు నీవు(3-79)
మరి ఆ చంద్రరేఖ
మంద మంత్రంబులను నీ మనుజవరుని
లోబగాచెంచి కలుపసంబోలె లాగి
విదప జోగి నాపండ . డించి
తెత్తు మీ సన్నిధికి నా ప్రతిజ్ఞ వినుడు(3-82)
అని ప్రతిన బూనుతుంది.

చంద్రరేఖను అలంకరింపచేసి శీలాద్రికడకు చెలికత్తెలు తీసుకొనిపోవు అలాంతి విశేష మేమున్నది. సాక్షాత్తు తల్లిదండ్రులే తెస్తారు.

మువ్వుర యాజేంద్రుల మంది
చెప్పుడు నొక్కెడుని, జొండదేలాగునని
విప్పుతు దిద్దుకొనియడో

మొప్పెతనము మోప్పవలయు మండపములో (3–106) అని అంటాడు. మువ్వురయారేంద్ర నాయిక చందం ప్రబంధ నాయికల ముగ్ధత్వాన్ని ఆటపట్టించడమే. సరకటిల్లె కళ్యాణ మండపంగా పట్టెమంచమే వేదికగా తండ్రే పురోహితుడుగా తల్లే పేరంటాలుగా చంద్రరేఖాశీలాద్రిరాజులకు పెళ్ళి జరుగుతుంది 'ఎవ్వరిని జేరనని గర్వమున్నది' యని ఆ పతివ్రతాశిరోమణి శీలాద్రికి అభయ ప్రదానం చేస్తుంది. 'ఇరవైన చేరడం' అన్న భావన రావడమే సుప్రసిద్ధ ... విరోధం. గూఢార్థం వెలువడే నానార్థాలను గమనిస్తున్నవారు చెలికత్తెలు నవ్వుతారు. వెంకటశాస్త్రి — మరి నాయకుడు

ఇల్లెఱుంగక పట్టెఱుంగక
మెల్లమెల్లను దానికిచ్చి మొగ్గును నిగ్గున్

తెల్లగు దత్తాపదర్వయ
వల్లవముల దండమురిసి పడికాపుండెన్
(3–159)

ఇలా ప్రబంధాలలోని ఏ నాయికకూ, ఏ నాయకునికీ ఏ నాయికతండ్రికీ సరిపోలని పాత్రలలో సమాంతరంగా, వికృతంగా అవహాస్య భాజనమై చంద్రరేఖావిలాపం కొనసాగుతుంది.

వర్ణనలు;–

ప్రబంధాంగాలలో ముఖ్యమైన అష్టాదశ వర్ణనలు చంద్రరేఖావిలాపంలో వికటంగానే కొనసాగుతాయి. చంద్రరేఖావిలాపంలోని బోయగొల్లావుపల్లి 'వ్యపస్థలో చుంబితాంబరమై' ఒప్పదం కాని 'లలితోద్యాన పరంపరాపిక శుకాలాప ప్రతిధ్వనులతో చెన్నొందడం' కానీ చూడము. బోయగొల్లావుపల్లెలో రకరకాల పశుకళేబరాలు, మాంస ఖండాలను పీక్కుతినే రాబందులు, ముసురుకొనే ఈగలు, బొక్కలుతినే నక్కలు. కుక్కలు కొల్లలుగా ఉంటాయి. ప్రబంధాలలో ఎంతో రమ్యంగా రూపుకట్టించే పురవర్ణనను ధ్వంసంచేస్తూ వెగటు కలిగించె రీతిలో అపసవ్యమార్గంలో జగ్గకవి చిత్రీకరించాడు

వార స్త్రీలోలుడైన సీలాద్రిరాజు వైతరణిలో పడే విధంగా సూర్యుడు గ్రుంకాడని సూర్యాస్తమయ వర్ణనలో కథాంశాన్ని జోడించిచెప్పడం; అట్లాగే సీల భూపతి అపయశస్సులాగా అంధకారం వ్యాపించిందనడం శరీరం మీద వ్యాపించిన రస పొక్కుల్లాగ నక్షత్రాలు ఉన్నాయని ఉత్ప్రేక్షించడం మొదలైనవన్నీ కవి వికటప్రవృత్తికి

చంద్రరేఖకు హీనోపమలు వేసి వర్ణించడం జగ్గకవి ఇతివృత్తాన్ని జోడించి ప్రకృతివర్ణన చేసిన మనుచరిత్ర కావ్యాలలోని పద్యాలకు పేరడీలుగా వీటిని భావించవచ్చు. (3–10) ఆది వికటకల్పనా చాతురికి చక్కని నిదర్శనం. ముఖాన్ని చంద్రబింబంతో కాకుండా కోతితోను. కంఠాన్ని కంబువుతో కాకుండా కొంగతోను, కన్నులను పద్మాలతో కాకుండా పిల్లికన్నులతోను, పెదవిని దొండపండుతో కాకుండా తొజ్జితోనూ స్తనాలను కుంభాలతో కాకుండా కొలిమితిత్తులతోనూ పోల్చడం గతానుగతికంగా లాక్షణిక గ్రంథాల్లో చెప్ప బడ్డ కవి సమయాల నన్నింటిని వరుసగా పేర్చి కవిత్వాల సృష్టించే వారిని అవహేళన చేయడమే అవుతుంది.

పురపరిస్థితులు, సూర్యచంద్రుల ఉదయాస్తమయాలు, చీకట్ల చీకాకులు, చుక్కల రభసలు వనితల వైఖరులు. శిశిరోపచారాలు,– ఇలా దేన్ని యినాసరే ఉన్నతంగా ఉత్తమంగా వైభవోపేతం చేయడం ప్రబంధకవులకు సాధారణ లక్షణం. కాని జగ్గకవి ధోరణి వేరు. సాధారణ ప్రబంధ పక్కని విపర్యయం చేసిన వికటరీతి ఇది. ఇక్కడ అంతా అస్తవ్యస్తమే. అంతా అపసవ్యమే ప్రబంధాలలో ఎప్పుడూ 'ఎత్తు'కు తీసుకొని వెళ్ళే వర్ణనలు చదివి వాటికే అలవాటుపడిన చదువరులకు అదేతీరుగా, అంతేవేగంగా జగ్గకవి 'కిందకు' తీసుకొని వెళుతుండడం చూసినపుడు ఆశ్చర్య సంభ్రమాలు కలుగుతాయి. ఆదేకవి సాధించదలచుకొన్న వికటత్వానికి ప్రయోజనం.

భాష:–

ప్రబంధాలకు అలంకారికశైలి జీవం. ఓజః పూరితమైన భాష ప్రబంధలక్షణాంలో ఒకటి. జగ్గకవి ఎదురుతిరిగాడు. ప్రబంధలక్షణమైన అలంకారికశైలిలోనే రాస్తూ నిత్యవ్యవహారంలో ఉండేభాషను గ్రంథస్థంచేశాడు. వస్తాడు, తెస్తాడు,

ఇస్తాడు, చస్తాడు, వంగుండు, తొంగుండు, లంజ టక్కు, స్త్రీపురుష జననాంగ స్ఫోరకమైన రతిక్రియా సూచకమైన దేశీపదజాలం బాహాటంగా జగ్గకవి కావ్యస్థం చేశాడు. ఆయాసందర్భాల్లో సంస్కృత పదజాలం ప్రయోగించకుండా, ఇతర సమానార్ధకాలు వేయకుండా కావాలని జన వ్యవహారంలో ఉండేపదాలను వాడి గ్రామ్యత్వాన్ని ఇలవరిచి సమకాలీన భాషా సాహిత్యస్థితికి, అభి ప్రాయాలకు విరుద్ధంగా జగ్గకవి వ్యవహరించాడు.

అనుకరణలు :

పూర్వకవుల పద్యరచనారీతిని కూడ జగ్గకవి వదిలిపెట్టలేదు. వికటంగా అనుకరించాడు.

హాయనుః ధర్మరాజతనయాయనుః నన్నెడ బాయనీకుజ

న్నేయను...... (ఆంధ్రమహాభారతం ద్రోణ పర్వం 2–242)

అనే తిక్కన పద్యాన్ని

హాయనుః జంచరీక నిచయాంచిత కుంచిత రోమకామగే

హాయను. (2–124)

అని వికృతంగా విడంబించిన వైనాన్ని గురించి పేరడీ లక్షణాలను—అనుకరణ ప్రాధాన్యాన్ని చర్చిస్తున్న సందర్భంలో విశదీకరించడమైంది. 'ఈ పద్యం ప్రబంధశైలి అంతటికి పోటు' అన్నాడు మాచిరాజు దేవీప్రసాద్.

సహసా నఖంపచ స్తన దత్త పరిరంభ
మూమూల పరిచుంచితాధరోష్ఠ
అ స్తిమిత భావజారవమావదూటి
ప్రథమ సురతంబు గంధర్వపతి గరంచె
(మనుచరిత్ర 3–116)

అనిసాగే అల్లసాని పెద్దన పద్యంలోని అల్లికనూ జిగినీ బిగినీ గ్రహించి జగ్గకవి ఇలా వికృతీకరించాడు

పారదోవమ పీక్యధారా తతభగంబు
స్తనచర్మ ఛత్రికాతాడనంబు
... ...
గార్ధభస్వర నిస్సర ద్గ్రామ్యవచన
మమిత రోదన జలపూరితాననంబు
చంద్రరేఖాభిధాన వేశ్యానలాస్య
ప్రథమ సురతంబు నీలభూపతి గరంచె
3–138

అని వికృతీకరించాడు. 'ఈ క్రిందిది పై పద్యానికి మక్కికి మక్కిగ వ్రాసిన పేరడీకాదు. మొదటి చూపులో రెండింటికి సామ్యం కానుపించదు పద్యమంతా వ్రాసి అక్షర్నే తిప్పికొట్టాడు జగ్గకవి పెద్దనకు వచ్చి తగిలేట్టు. అఖరిపాదం ఒక్కదాన్ని ఒకటి తాకలేదు. ఆఖరిపాదంలో గిఱ్ఱున తిరిగింది. పెద్దనగారి సిద్ధమైన పద్యంమీదికి, వెంటనే పేరడీ అయి కూరుకుంది.'

దాని జానగు యోనిలో నటీంపని మహో
ద్దండ దర్పిత కామదండ మేలః
దాని కోమల సుధాధరము గ్రోలని మధు
రిస రుచి వ్యాలోల రసనయేలః (2–86)

పద్యం భాగవతపద్యానికి అనుకరణ ప్రాయమైందేనని చూడగానే తెలుస్తుంది. ఈ విధంగా జగ్గకవి పూర్వకవుల పద్య రచనా ధోరణిని వికటీకరించిన దృష్టాంతాలెన్నింటినో సోదాహరణంగా చెప్పవచ్చు.

అన్ని ప్రబంధాలలో సాధారణంగా గోచరించే నాయకుల వర్ణనా సందర్భాలు, ఉపాలంభాలు, సంభోగాలు మొదలైన 'శృంగారవర్ణనలు' ఈ కావ్యంలోనూ ఉన్నాయి. కాని అవేవీ కూడ లైంగికోద్రేకకాలు కావు. సాంప్రదాయికమైన ఉపమానాలు ప్రయోగించడంలో విద్యుల్లతాంగులు, శతపత్రేక్షణలు, అణుమధ్యలకు కాలం చెల్లిందని చాటాడు. కొందకల్లేదు. దూఁగొండ చిగురుప్పు శిశిరోపచారాలకు స్వీకరించడంతో తామరతూండ్లు గొజ్జంగి నీరు కర్పూరధూళి గాలికి కొట్టుకుపోయాయి. భూతద్దం పెట్టి అన్వేషించినా కళాత్మకమైన చిత్రణ ఆనందకరమైన భావం పుడికారపు సొగసుదనం కనిపించకుండా చేయడానికి జగ్గకవి ప్రత్యేకంగా కృషిచేశాడు. జనవ్యవహారం లోని భాష ప్రయోగించి, గ్రామ్యత్వాన్ని అలవరిచి గ్రాంథికభాషను, ఆ భాషలోని పలుకుబళ్ళను ఆటపట్టించాడు.

ప్రబంధ కవిత్వంలో ఆనవాటగా ఒక విషయాన్ని చెప్పే సందర్భాల్లో ఉపయోగించే పద జాలానికి, పద్ధతికి పీటిని పటి కిరణగాలునే బాధాలి. కాని కామోద్రేకం కలిగించేవిగా తలపోయడం పొరపాటు. అహల్యా సంక్రందనం, రాధికా సాంత్వనం కావ్యాల్లాగా పాఠకుల్లో లైంగికోద్రేకాన్ని రెచ్చగొట్టాలనే తపన జగ్గకవికి ఉంటే ఈ వికటీకరణలవల్ల కలుగుతున్న అపహాస్య భావానికి, జుగుప్సా భావానికి వీలుపడేది కాదు. చంద్రరేఖా విలాపంలోని జననాంగాలకు సంబంధించిన దేశి పదజాలం, రతివిషయాలు, హీనోపమ సామగ్రి వీటన్నింటికి జగ్గకవిలోని విధ్వంసక తత్వమే ప్రధాన ప్రేరణ

ఆహ్లాదజనకమైన భావశకలం, ఆమోద యోగ్యమైన సన్నివేశం, రమణీయతా ప్రతిపాదకమైన వర్ణనా జగ్గకవిలో ఏ మాత్రం మాడదు. ప్రబంధాలకు కార్బన్ కాపీలుతీస్తూ జీవంలేని అనుకరణ సాహిత్యంగా చలామణీ అవుతున్న క్షీణయుగ సాహిత్య కాలంలో జగ్గకవి కవిత్వం విస్ఫోటనాకారంలో వచ్చింది. అలా వచ్చినప్పుడే సమకాలీన సాహిత్యధోరణిని కవులు గుర్తించగలరు. జీవంపోయి పిప్పిమాత్రమే మిగిలిన ఆకారాలు, కాలంచెల్లిన పలుకుబళ్ళు వర్ణబంధాలు తిరిగి యౌవ్వనం వేషం వేసుకుని ఊరేగకుండా జగ్గకవి చావుదెబ్బ కొట్టాడు. సామాజిక ప్రయోజనం దీనివల్ల ప్రత్యక్షంగా లేకపోవచ్చు. కాని పరోక్షంగా ఉంది. జడతామయమైన సాహిత్య రూపాల్ని ధ్వంసం చేయడం ఒక ప్రయోజనం. తనను పరాభవించిన కృతిపతిపై ప్రతీకారం తీర్చుకోవడం రెండవది. నిజానికి రెండవదిగా చెప్పబడినదే మొదటిది. మొదటిదిగా చెప్పబడినదే రెండవది. కవిగా తాను సాధించుకున్న ప్రయోజనం అపకారిని అవమానపరచడం అయితే కవి–అపకారి ఇద్దరు మర్త్యులు కావడంతో వారిమరణంతో ఆ ప్రయోజనం ముగిసింది. కృతిపతి జరిపిన అన్యాయానికి సాక్ష్యంగా కావ్యం నిలిచిపోయింది. వ్యక్తిగత కారణం వలన కలిగిన ఉద్రేకంతో రాసిన కావ్యంలో ఇనా వరకున్న సాహిత్యపు విలువలు తృణీకరింపబడడం జరిగింది.

చేమకూర విజయవిలాసం చిట్టచివరి ప్రబంధం. అనుకుంటే ఇంకా జగ్గకవి అన్న చిమ్మకవి రచనలు 'ప్రబంధాలు' అనుకున్నచే పింగళారగనలు ఎక్కడికి పోయాయి? తూమాటి దొణప్పగారి 'ఆంధ్ర సంస్థానములు–సాహిత్యసేవ' లో సంస్థానాల కాలంలో వందల ప్రబంధాలు వెలువడ్డట్లు సాక్ష్యా-లున్నాయి. వాటినన్నింటిని సాహిత్య చరిత్రకారులు 'కీచురాళ్ళ ధ్వనులు జీవరహిత కావ్యాలు'' అని సముచితంగా తీర్పు చెప్పారు. జగ్గకవి చేసింది.

కూడ అదే. తాను కవి కావటంతో ఎగతాళిగా జుగుప్సావహంగా రాసి విరక్తి కలిగించే ప్రయత్నం చేశాడు జగ్గకవి హేళన చేసి 'వికట ప్రబంధం' రచించిన పిదప గొప్ప ప్రబంధాలు పుట్టలేదనడమే ఇందుకు నిదర్శనం, ఆధునికులైన జరుక్ శాస్త్రి, మాచిరాజు దేవీప్రసాదుల్లాగా "పేరడీ రాస్తున్నా" అనుకొని జగ్గకవి రాయలేదు. తన కోపాన్ని మనస్సులో పెట్టుకొని తనకే తెలియకుండా జగ్గకవి పేరడీ ప్రబంధం రచించాడు. అందువలన పేరడీ లక్షణాలన్నింటికి ఈ కావ్యం ఒదగకపోవచ్చు.

ఇది ప్రబంధకవిత్వం పట్ల, సంప్రదాయ కవిత్వం పట్ల పరిహాసదృష్టిని కల్పించడం కోసమే కాని తన రచనామార్గం పట్ల అనుయాయిత్వాన్ని ప్రోత్సహించడం కోసం చేసిన రచన కాదు. అందుకే 'పల్లవసుచరిత్రలు' లాగా 'పిల్లచంద్రరేఖా విలాపాలు' పుట్టలేదు. అరుద్ర శేషగిరిరావుగారు ఈ విషయాన్ని గుర్తించారు. 'ఈర్ష్యచేతనే అనుకొనుడు జగ్గకవి యీగ్రంథము రచియించినది. ఎట్లు జనసేమి దీనిని వెల్వరించి ఆంధ్రసారస్వతమున నూతన మార్గగామియైనాడతడు. అనుకరణము మానవులకు గోణములు కట్టుటాది గని గుణమే యైనను ఏకో చంద్రరేఖావిలాపమునకు ప్రతిబింబములు బయలుదేరలేదు. అది ఒకవిధముగా మనయదృష్టమే'3

నిజానికి జగ్గకవిది అనుకరించదగిన కవితా మార్గం కాదు. ఉద్దిష్టంగా నయినా ఎలా రాయకూడదో చెప్పడమే అతని పుస్తకం చేసేపని.

కూచిమంచి జగ్గకవి ధోరణితో రేకపల్లి మహాదేవ నామ ?పి పిళ్ళ వేంకట నరసింహుడు అనే వ్యక్తిని ద్వేషించి హేళన చేస్తూ 'మిశ్ర చమత్కారానుసార పరిహాస కథాసంబంధ బంధురంబగు ప్రబంధం' రచించాడు. దాని పేరు చిన్ని వెంకట నరసింహం. అముద్రితం, మద్రాసు ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలో ఉంది.

కవిత్వానికి ఆలంబనం కాలం

సోమసుందర్

కవిత్వం కాలానుగుణంగా ఉద్భవిస్తుంది. కాలంతో సంఘర్షిస్తూ పెంపొందుతుంది. కాలీన జీవలక్షణాలను అంతర్గర్భీకరించుకుంటుంది. కాలాతీతంగా ప్రభాసిస్తుంది

అచ్చమైన కవిత్వానికి కాలమే నైసర్గిక ఆలంబనం. వైశాల్యమూ, ఔన్నత్యమూ, సాంద్రత్వమూ కలిగించి పరిపోషించే జీవశక్తి కాని కాలమే సర్వస్వరూప స్వభావ నిర్ణాయక శక్తికాదు. ప్రేరణాత్మక పాత్రను నిస్సందేహంగా నిర్వహిస్తుంది. జర్నలిజం అయితే కాలాధారంతో పుడుతుంది. కాలంలోనే సంగమిస్తుంది

మన పూర్వకవులు 'నీటికానుపు' అనే పదాన్ని అగ్గికి పర్యాయపదంగా ప్రయోగించారు. దానికే మరో పదం నీటి చూలి అనీ ఉపయోగించారు. నీటి తాత అనే పదం వాయువు అనే అర్థంలో సాధించారు. జలజానికి సమానార్థకంగా నీటి పుట్టునూ రూపొందించారు.

ఇలాంటి పదాలను నీలాసుందరీ పరిణయంలో వందలాదిగా ప్రయుక్తం చేశారు. కూచిమంచి తిమ్మకవి. ఎక్కడ కనిపించినా ఇలాంటి పదాలు కృతకంగానే ఉంటాయి. అనాస్వాద్యంగా గొంతు కట్టుకుంటాయి. ప్రజల దినవారీ వాడకంలోకి ఎక్కరావు.

సాధారణ జన ప్రయోగంలో పల్లెపట్టు పలె నీటిపట్టు సర్వత్రా వినిపిస్తుంది. కాని ఒక ఆధునిక కవి—తన కవితా సంపుటికి నీటి పుట్ట అని నామకరణం చేశాడు.*

ఇది సిద్ధపదంకాదు. అర్థాన్ని సాధించుకో వచ్చు. భాషను శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషించే పెద్దలే తికమక పడ్డారు. సంప్రదాయాన్ని— నుడికారాన్ని అభివ్యక్తి సౌలభ్యాన్ని వారు పరిగణనలోకి తీసుకోవడం లేదు. నిత్యం ప్రజలు రూపొందిస్తున్న వందలాది భాషారూపాలను స్వీకరించడం లేదు.

సముద్రాన్ని ఈకవి నీటిపుట్టినా భావించాడు. అసలు సముద్రం నుంచి కవి స్వప్న సాగరంలోకి జరిగాడు. కల్లోలం కలిగించిన కలలను వర్తమాన జీవితం ఆపాదించడం లేదు. అందుకే కవి "తలలిండ యుద్ధ విమానాల రెక్కల్ని గుచ్చుకొని సముద్రమైదానం మీద కురుస్తోంది వికృతంగా ఆకాశం" అని ఒక బీభత్స రాజసాన్ని

○ శ్రీ దేవప్రియ 1992 లో విడుదల చేసిన కవితా సంపుటి.

కళాకేళి నికేతన్, పిఠాపురం—533 450.

ఆకాశంలో దర్శిస్తాము. భూమిలో పుట్టిన మనుషులం భూమినే చూస్తూ బ్రతకలేం. మనపాదాలు భూమిమీదే నడయాడుతున్నా మన ఆశలు నక్షత్రాల్ని వెదుకుతూనే వుంటాయి. ఆశలకీ భయాలకీ భీకర ప్రళయాలకీ ఆకాశమే అక్షరమవుతోంది కనక:

వర్తమాన ప్రపంచం డబ్బు చుట్టూ ప్రదక్షిణాలు చేస్తోంది. డబ్బు చెప్పు చేతల్లోనే ఆడుతోంది; పాడుతోంది. దేశాల తలల మీద ఎగిరే జెండాల రంగులు మార్చేస్తోంది. అన్నాడో ఆధునిక కవి. ఇది సత్య సందర్శనమే. వాస్తవికత పై ఆధారపడి ప్రభవించిన కవితా చిత్రమే. వర్తమానంలో కలలో డబ్బు చేయలేని పనులు లేనే లేవు. మాఫియా గాంగుల్ని ఉసిగొల్పగలదు. పరమత హత్యలు సునాయాసంగా చేయగలదు. సుందర భవనాలను బాంబులతో కూల్చివేయగలదు. విమానాలను కూల్చగలదు పూలమాలలలో ప్రాణాంతక బాంబుల గుప్తపరచి అందించగలదు. అది చేయగల ఘాతుకాలు వేల వేలు. డబ్బు ప్రాధాన్యం మరీ ఇంత విపరీతం కావడం మన దేశంలో సర్వ పతనాలకూ కారణమవుతోంది, గత నాలుగు దశాబ్దాలకాలంలో ఇది మరీ విపరీతమైపోయింది. సకల భ్రష్టతలకూ ఆలవాలమవుతోంది.

మన ప్రజాస్వామ్య ధనస్వామ్య ప్రజాతంత్రంగా మారిపోయింది. మహనీయుల త్యాగాలూ స్వప్నాలూ డ్రైయినేజీల పాలవుతున్నాయి. ఈ వేదనా మయ విష్కంభం నుంచి కవి కాస్త కన్ను మూసుకుందుకు అవకాశం దొరకదు. అందుకే—

“పక్షులన్నీ నిద్రపోతున్నవేళ ఒక్కడినే లేచి వెన్నెలగగనంలో మబ్బుజెండాగా మారి రెపరెపలాడాలని వుంటుంది” అని వాంఛిస్తాడు. హార్దిక లాలసలు మాత్రం తెరపి కలిగిస్తూ ఉంటాయి. కాని వాస్తవభూతలంపై స్వేచ్ఛావిహారానికి అనుమతి ఇవ్వవు. “చల్లగాలి క్రమిస్తున్న పొరలకీ, పలుగులకీ, కొడవళ్ళకీ. కన్నీళ్ళకీ నిద్రాభంగం కాకుండా విచ్చుకత్తులు పుచ్చుకొని పహరా కాయాలని వుంటుంది” అదీ వివేకమన. సామాజిక సమభావన కోసం కవిహృదయమే కావలాదీపం. శ్రమైక జీవన హితైషిగా కవిహృదయం ప్రతి రాజించక తప్పదు.

కాని కవిత్వం అతి వ్యాప్తిని భరించలేదు. అతి వ్యాప్తికి లొంగితే కవితాభావన వచనత్వంగా వికటిస్తుంది. కవితాభావన సాంద్రతరంగా అభివ్యక్తమైనపుడే కవితగా ప్రశస్తి పొందుతుంది. రసజ్ఞుని సంతుష్టి కలుగుతుంది. కవిత్వం జలపాతంగా వింపిపోతే పట్టుకు అందదు.

ఎంత మనోజ్ఞ కవితాభావమైనా ఉజ్జ్వలసుందర మూర్తిగా నిలవదు. పచ్చి వచనమై రసిస్తుంది. స్ఫటికీకరణంలోనే బహుముఖీన ప్రతిబింబ సమాహారం దర్శన మీయగలుగుతుంది. కవి నిరంతరాయంగా పరిసరాలతో సంఘర్షిస్తూనే పురోగమిస్తాడు. గ్రంథానికి గ్రంథానికి నడుమ తీసుకున్న కాల వ్యవధి గురించి విమర్శకులు స్మరించ పని లేదు.

ఈ సీజ పుట్టుకకు సుమారు పదికేళ్ళ చారిత్రక నేపథ్యం వుంది. ఆ నేపథ్యం అంతర్ బహిర్ సంఘర్షణా జనిత జీవిత క్లేశం. ఏ మహత్తర శక్తి హఠాత్తుగా ఆకాశం నుంచి వూడిపడదు. ఏ రాత్రి మహత్తర కవితామృత కలశాన్ని హస్తగత మొనర్చదు. కవికే కాదు— ఏ ఆధునిక మానవునికీ ఏ దివ్య శక్తీ అభయ హస్తం అందించి ఆదరించదు. అహరహం సంఘర్షణాత్మక హృదయుడై అమేయ పిపాస సంతప్తుడై సాగుతున్న వర్తమాన

మానవుణ్ణి ఏ దివ్య శక్తీ స్వాగతించి సంరక్షించదు. 'I am holding you by the right hand. I tell you do not be afraid. I will help you'. అంటూ బైబిల్ భాషలో సాంత్వన మందించదు. సకల సౌందర్యాలూ మానవ కృషి మూలాలే! సంక్షోభాంతరంగుల కోసం వెలిగే వెన్నెలరేఖలే!

ఈ అవగాహనా ప్రేరకంగా ఉద్భూతమైనదే యితని అమ్మచెట్టు (1979) అనాడు అడవిని కీర్తిస్తూ కవి—'రేపటి దేశానికి ఈనాటి తల్లివి నువ్వు రేపటి ఆకాశానికి ఈనాడే పూచిన సూర్య పుష్పానివి నువ్వు' అనడం కవితాపరంగా హృద్యంగానే వుంది కాని ఇన్ని వేల వత్సరాలలో మానవుడు సాధించిన నాగరికతా విజయాలన్నీ చివరికి మరం విప్లవంపేర అడవిపాలు చేస్తున్నామేమో ఆగి ఆలోచించుకోవడం అవసరం. ముఖ్యంగా కవులు విమర్శకులై పునరాలోచించు కోక తప్పదు. మృగాభిరి కేళాలకులోనై అడవిపులి తోకపట్టుకు పరుగు తీయడం ఎన్నాళ్ళో సాధ్యం కాదు. ఈ అరణ్యతాండవం ఇకనైనా అరికట్టు కోవడం మన భావితా భవిష్యత్తుకు ఆరోగ్య ప్రద మనిపిస్తోంది.

ఇన్నేళ్ళ గడిచిన తర్వాత పరామర్శించు కుంటే-దేశ భవిష్యత్తుకు శీఘ్రోద్ధరణానికి అడవితల్లి ఆతిథ్యపాత్ర వహిస్తున్న దాఖలాలెక్కడా కనిపించడం లేదు. పైగా దొంగలముఠాలకూ, చందనం స్మగ్లర్ల గ్యాంగులకూ, పరదేశ ప్రాపకంతో దేశ విచ్ఛిన్నానికి పోరాడుతున్న సాయుధ ఫాసిస్టు బీభత్సవాదులకూ అడవులే కాదా ఆకరమవు తున్నాయి! ఆటవిక ఉద్యమాలు-అభిప్రాయ విభేదాలనే పరస్పర హననోత్సవ పారవశ్యంలో దిగ జారడం పురోగతి కాదు. పీడిత జనవిముక్తి గానంగా మారిపోవడం కన్నా శోచనీయ స్థితి ఉండదు. అతివాదులైన వామపక్షీయులు ఇన్ని ముఠాలుగా విడిపోవడంవల్లనే మతవాదులు దుష్టశక్తులు నిర్నిరోధక మవుతున్నాయి. దేశాన్ని అతలాకుతల మొనరిస్తున్నాయి. అందుకే— అడవి తల్లిపాత్ర వహించడం మాని—మరుభూమి తల్లిగా మారిపోయిందేమో పరిశీలించుకోవడం అవసర మవుతున్నది.

ఆధునిక కవిత్వం నేడు ప్రధానంగా బీభత్స వికటాట్టహాసాలనే వినిపిస్తోంది. ఒకప్పుడు విరసం ప్రదర్శించిన విమూర్త ఆశలకు ఆకృష్టులై ఆధునిక కవులెందరో వాళ్ళని ఆశ్రయించారు. విపరీత ప్రభావాలకూ లోనయ్యారు. సైద్ధాంతికంగా నమ్మకాము నిభాయించుకోలేక పోయారు. విరసం రానురాను బలహీనమై పోయింది. అది కష్టదశకు చేరిందని దాని నాయకుడు శ్రీ కె. వి. ఆర్. కంఠోక్తిగా యిటీవల అంగీకరించక తప్పింది కాదు. నేడు విరసం బతుకంతా గద్దర్ పాటల బిందులపై ఆధారపడుతోంది.

విరసం ముందులేరు వయోవృద్ధ రచయితలు. శ్రీశ్రీ, కుటుంబరావు, రావిశాస్త్రి, కాళీపట్నం రామారావు ప్రభృతులలో తొలియిరువురూ కాలం చేశారు. మరియిరువురికీ భ్రమలు తొలగాయి. స్తిమితపడ్డారు. శ్రీశ్రీ తన మనోప్రస్థానంతోనూ, కె. వి. ఆర్. జెయిలు కోకిలతోనూ విప్లవకవిత్వాన్ని నికృష్టస్థాయికి దిగజార్చారు. విరసం కవిత్వానికే బేనజర్ చేశారు.

ఇన్నాళ్ళ తర్వాత అడవి అనే ప్రత్యయం— పరప్రత్యయ నేటి బాద్ధకి పట్టుకొన్నట్లుగా మారి పోయింది. ఈ మాట నేనుఅంటే కొందరికి మింగుడుపడదని నాకు తెలుసు. చరిత్రగతి

యథార్థానికి శిథిల మూర్తులుగానే అంచనేస్తుంది. తిరస్కరించడం ఎవరికీ శక్యంకాదు. క్షమ్యానిస్తు ఉద్యమం సమైక్య జనవాహినిగా పురోగమించిన నాడు—ఈ కవి ఆశించినట్లు—'ఈ దేశాన్ని ప్లాస్టిక్ తీగల విషవృక్షాల విధ్వంసవనాలనుంచి కాపాడటం' సాధ్యంకావచ్చు. పిల్లసమేళాల వంటి—అల్పిష్ట బృందాల వైయక్తిక చర్యలవల్ల—ఈ మహత్తర భూఖండంలో సామ్యవాద సూర్యోదయం సాధ్యం కాదు.

అంతవరకూ—'ఆత్మవీథులలో తిరుగాడే పేదావుల మరుభూముల్లో భూడిదకాణాలు'గా మారిపోక తప్పదు. అప్పటివరకూ—'అస్తవ్యస్తంగా కలిగిన ఈ అయోమయ దర్శనమ్మోళనం నుంచి ఒక నిస్పష్ట సమాజమూర్తి' ఆవిర్భవించదు.

'ఆ తేజోర్భవ పునఃహారతి కోసం, ఆ సముత్కర్షపు సంఘటనకోసం—సక్షణంగా ఏకో న్ముఖంగా నిరీక్షిస్తే తప్ప సాధ్యంకాదు. సనాతన వాద పునరుద్ధరణ ప్రయత్నాల కోసం రుద్ధ కంఠాలతో వృద్ధ హృదయాలు చేస్తున్న కృషిని ప్రతిఘటించలేము.

అమ్మచెట్టు కావ్యంలో కూడ, పదాంకోటికి చేరిన పద చిత్ర ప్రాభవం కాంతులీనుతోంది. 'ఆకాశాన ఏనుగు మెడలో వెండి గంటలా వేలాడే ఒంటరి చంద్రుడు' అనే మనోజ్ఞ పదచిత్రం ఒక అపూర్వ సృజన. 'తాకాలు బిగించిన మబ్బుల వెనుక తారట్లాడుతున్నాయి అక్షరాలు' అన్న పదచిత్రంలో మబ్బులు కమ్మిన ఆకాశంలో ఉండీ ఉడిగీ మిణుకుమనే నక్షత్రాల వంటి స్పష్టం కాని ఊహాను మన హృదయంలో కలుపుతోంది. ఊహా మబ్బుల వెనుక యథార్థ కవితాక్షర సముదాయం తారట్లాడుతున్న దురదృష్ట సన్ని వేశాన్ని కవి ప్రత్యక్షం చేస్తాడు.

నేటి పౌరులలో మనో వైక్లబ్యం పెరిగిపెరు తోంది. బ్రతుకునిస్తేజమై పోతోంది. 'ఎవడి రూపాన్ని వాడే అద్దం మీద పగలకొట్టు కోవాలని పించడం'లో ఉబ్బురంలేదు. విద్యుత్సంయోగాత్మక సాగరాన్ని, సూర్యుణ్ణి, చంద్రుణ్ణి అనుపచ్చని కుప్పెల వంటి అందాలరాశుల్ని ప్రత్యక్షించవని ఏమెరకు గొంతూ కవిత్వం శాసించలేదు

'సాయుధ సముద్రంలా - వెన్నెముకల ఉద్యమంలాగ సూర్యుడు దర్శన మివ్వడంలో కవి భావుకత్వాన్ని పులుముదుగాకుంక సనకృత వేదసూర్య పదం జనజీవాలకు ప్రతీకగా స్వీకరిస్తే అపగాహన సుగమమవుతుంది. కాని నేం విడిచి. గగన వీధిలో పర్యటించే భావ కవిత్వ మా వేదంతో ఆధునిక కవిత్వంలో మళ్ళీ ప్రవేశించ నక్కరలేదు. స్థూల దృష్టికి సైతం అందే భావచిత్రాలను కవి చేకూరిస్తే మరింత స్పష్టత ఏర్పడుతుంది. సముద్రంగురించి అమ్మచెట్టులోని యీకవి—నేయితలల నాగుల్లా అలల నాలుకలు చాచుకొని పైపైకి వస్తోంది సముద్రం... నాపాహాల మంత్రదండాలు తగిలితే, పడగల్ని రాతిగట్టుకేసి కొట్టుకొని—మళ్ళీ పిలోస్థలలోకి నిష్క్ర మిస్తోంది. ('వేయితలలనాగు) అని చదరోక్తి ఉత్ప్రేక్షను సంపన్నం చేసింది. ఆనాడే సము ద్రానికి సిటిపుట్టుక ప్రతిష్ఠించుకొన్న కవి. రెండో కవితా సంపుటి కాపేరు పెట్టుకోవడం అబ్బురం కాదు.

డిలాన్ థామస్ అనే చెప్పినట్లు—

'A process in the weather of the hearts damp and dry: a darkness in the weather of the eye is half its light—'

ప్రస్తుత వాతావరణంలోని వాస్తవికత ప్రతి కవి నేత్రాన్ని పలకరించక తప్పుకోదు. చూడ గలగాలేగాని ప్రతిభ అరచేతికి స్వర పేటిక అలంకరించుకోగలదు. ఆదిసుప్తమై ఉత్త చర్మ దర్పీకరణా అనిపించవచ్చు కవితామృతస్వరాలు ఒలికిస్తున్న సమయంలోనే ఆది స్వరపేటికగా దర్శనమిస్తుంది.

తుమ్మచెట్టు కొసకొమ్మలకు వ్రేలాడే బంగరు పిచ్చుకలగూళ్ళు గ్రామసీమ హృదయ చలిమూటల్లా వ్రేలాడుతున్నాయి. 'శకునరాగం తెలిసిన ప్రాణికి సూర్యుడు చేతులెత్తి నమస్కరిస్తాడు. సంజ రంగు దుమ్ము రేపుకుంటూ. సంగీతం ఇంటిముఖం పడుతుంది'. ఎబ్‌స్ట్రాక్ట్ సంగీతాన్ని కిర్రుచేస్తుంటే ఆయోమయంగా భావించేవాళ్ళున్నారు. ఆ దుమ్ము ప్రమోదజీవుల పాదధూళిగా భావనచేస్తే అనవగాహన మేమీ ఉండదు.

నగరంలో పత్రికా కార్యాలయంలో మెత్తగా కూర్చుని కూనిరాగం తీస్తున్నప్పుడు యిలాంటి జీవనచిత్రాలు ఉద్భూతంకావు. కవిదర్శనం సామాన్య జనజీవన పంకంలోనికి తన వ్రేళ్ళు సారింపచేయాలి. సామాన్యుల క్లేశమయ జీవితం గుర్తించిన అసామాన్య కవితాకాంతులు వెలార్చగలుగు కర్తవ్యాన్ని ప్రకటాగరిత రోద్ధిర్లు నగరంగా స్పష్టపడుతోంది. నగరజీవన త్వరా మార్గం కన్న నేడు ఏ పదప్రయోగాన్ని వేగంగా నడిపిస్తున్నాడు.

"Slup navigates rhe ti des of time —and slup raolis mute about the bee ds—" అన్నవాడు డిలాన్ థామస్. 'నిద్రతూగే ముద్దగన్నేరు కళ్ళమీద మెలకువ తూనిగలా వచ్చి కూచుంటుంది.' అన్నవాడీకవి. డిలాన్ చూపినది నిశ్చేతన సౌందర్యం. ఈ కవి నిద్ర జాగృతీ సంచలనాత్మకం. ఇలాంటి కట్టులో కవి అంతరాత్మ మౌలిక ప్రజ్ఞను ఆవిష్కరిస్తుంది.

"The a bsor bed phisophy of the poet comes out without invitation·" అన్న ఒక వేత్త మాటలు ఉటంకించుకుంటే— సంవిధానం మరింత స్పష్టమవుతుంది... నిరామయంగా, నిర్మలంగా, నిరాడంబరంగా కవి హృదయాన్ని చీల్చుకువచ్చిన శాశ్వత సత్యాలే—కవితోపహారాలుగా నిత్యం భాసించగలవు. వాటికే సహృదయ నీరాజనాలు,......

కవితావీథి

తెలుగు –

[illegible]

దూరంగా– కనుచూపు మేరలో ఊరు.
ఊరిలో– తీర్చిదిద్దబడ్డ వీధులు–
అందమైన గవాక్షాలతో
వీధులలో నిర్మింపబడ్డ హార్మ్యాలు–
సెలయేరు– జనపదానికి దూరంగా.
గుడులు–గోపురాలు– సెలయేటికి అటు ఇటు–
వాటికి ఆనుకొనే–
గ్రామం కోసమే నిర్మింపబడిందా అన్నట్టు–
అక్షరవాస్తు శిల్పిచే నిర్మింపబడ్డ అందమైన
ఆరామం.

ఎంత అంతమైనదీ: ఆరామం
ఆరామం చుట్టూ వలయాకారంలో నిర్మింప
బడ్డ అందమైన ప్రాంతం
ఆరామంలో ఎన్నెన్నో పూల తీగలు-
చెట్లకు తీగలు–తీగలకు పూవులు-
మరెన్నో- అందమైన ఫలభరితమైన వృక్షాలు-
పూవులతో- విరజాజులతో-
వినూత్నమైన శోభతో-
వింత వింత కాంతులతో– వింత చైతన్యాన్ని–

[illegible] పెడుతున్నాయి.
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] స్థానం.
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] కవికులశేఖరులు.
తమకాప్తు [illegible]
ఈ ఆరామంలో [illegible]
ఆదికవి నన్నయ భారత ఇతిహాస వైభవం-
పెద్దనార్యుని స్వారోచిషమను సంభవం-
పోతనార్యుని [illegible]
విశ్వనాథ [illegible] శోభ-
[illegible]
[illegible]

జనతాపేట ఫస్ట్‌లైన్‌ల [illegible] కాలని [illegible] –522 2[illegible]2

మరోవైపు— సాహసోపేతమైన—
వీరనారీ వ్యక్తిత్వం—
పలనాటి బాలచంద్రుడు ప్రదర్శించిన వీరకృత్యం—
బ్రహ్మనాయుని బ్రహ్మపేక్షా నైపుణం—
ఒక రుద్రమదేవి— ఒక ఝాన్సీలక్ష్మి—
ఒక కాకతి గణపతి దేవుని కొల్వు కళాస్ఫూర్తి—
ఇక్కడే— ఈ ఆరామంలోనే—
నిత్యం సాక్షాత్కరిస్తుంటాయి
ఇక్కడ— శిలలకు కొదవలేదు
శిల్పకళా వైభవానికి తార్కాణంగా నిలచి పోయిన
ఎన్నెన్నో శిల్పాలు— శిల్పకళా చాతుర్యానికి—
తార్కాణంగా నిలిచి చరిత్రలో ప్రసిద్ధికెక్కాయి.
మరోవైపు. సంగీత కళానిధులు—
రసజ్ఞులైన ప్రేక్షకులను ఆకట్టుకొనగలిగిన
కర్ణాటక సంగీత ప్రపంచంలో— దిట్టలు—
తమజాతి బావుటాలను ఎగురవేసి—
దిగంతాలకు—
పుడమి తల్లి కీర్తి ప్రతిష్ఠలను వ్యాపింపజేసిన
ఒక అన్నమయ్య— ఒక క్షేత్రయ్య-
ఒక త్యాగరాజు— ఒక గోవన్న—
ఒక తుమరాడ సంగమేశ్వరశాస్త్రి—
ఇలా ఎందరో— ఎందరెందరో—
తమగోత్ర కళావైభవాన్ని
నేలకు నాలుగు చెరగులా—
వ్యాపింప జేసిన వారే— ఇంకొక వైపు—
దామెర్ల—కౌతావంటి ప్రముఖులు-
అమృత హస్తాలతో గీయబడ్డవారి చిత్రాలు
ఇక్కడే— ఆరామంలో—
ద్విగుణీకృతమై ప్రసిద్ధి కెక్కాయి.

కూచిపూడి [illegible] కళాప్రపంచం—
కాకతీయ వి[illegible]శిల్ప వైభవం
[illegible] వెలిగిన [illegible]—
[illegible] క్షేత్రాల [illegible]—
ఇక్కడే—
ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయి,
నాట్యశాస్త్రంలో
నలిగిపోయిన జాయప్ప సేనాని నృత్యకళావైభవం
కూచిపూడి—
బ్రాహ్మణ యువకుని కాలి అందెల రవళులు—
ఈ ఆరామంలో—
తమతమ కళావైభవాన్ని సంతరించు కొన్నాయి.
ఇచట— ఏ స్తూపమును తాకినా.
ఏ తీగను కదిలించినా.
తమ గతవైభవాన్ని చాటి చెప్తాయి.
అందుకే ఈ ఆరామం అంటే నాకెంతో ఇష్టం!

ం ం ం

ఆశ్చర్యం: స్వప్నం చెదిరింది.
అందమైన స్మృతి పథం తొలగింది.
దూరంగా కనిపించే ఆ జనపదం—
నాకు జన్మనిచ్చిన తెలుగుతల్లి.
ఎందరి గుడులు—గోపురాలు—
తెలుగు కళావైభవానిక ప్రతిరూపాలు.
సెలయేటి
నేనునిత్యం అమృతంలా సేవించే తెలుగునదులు
ఇది ఆ ఆరామం—
ఎలిమి కళలు పుట్టి నిల్లుగ నిలిచిన తెలుగునేల.
కవినై నేను గీతికలల్లుతాను
నాజన్మను-సార్థకం చేసుకొంటాను.
జననీజన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి

భారత ప్రశస్తి

డి.వి. మురళీమోహనాచార్య

క. నన్నయ సత్కవితాసం
పన్నుడునై "ఆదికవి" గ వాసిని గని సం
పన్నుడు నే కవి సేయని
తెన్నున తెలుగన్నుల కిడెఁ దెల్గుగను, దెలిపిన్.

గీ. "శబ్ద శాసనుఁడనఁగ సుశబ్దరాజి
నిలిపె తెలుగున నయ్యది నిత్యమయ్యె
దేశభాషల యందున దెలుఁగు లెస్స"
యనిన నుడి చాలు మనభాష ఘనత దెలుప

గీ. తినిన గారెలే దినవలె వినిన భార
తమును వినవలె" నను సూక్తి ధరణి యందు
పరమ సత్యమై శ్రీమహాభారతమ్ము
చదువు వారికి నిడు పురుషార్థ చయము.

సీ. భారతమా ? అది భరతవాసుల పుణ్య
ఫలము నన్నయచేతి కలము బలము
నది యాది కావ్యమా? యఖిలాంధ్ర జనముల
పాలిట సంస్కృతి పట్టుగొమ్మ
కురు వంశ చరితమా? పురుషార్థ మరచేతఁ
జూపింపఁజాలిన సూక్తులనిధి

మెట్టుపల్లి

వంశమునే [illegible] కీర్తి
[illegible] పొరివడఁగన్.

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible] ముఖ్యమబ్బఁ

గీ. తన [illegible] యుక్తి"
[illegible] నెల్లఁ [illegible]
దెలిసి [illegible] దెలుఁగు సేయ
బూనక [illegible] వాగడఁ దరమె?

ఉ. రాజ [illegible]
[illegible]
[illegible]
[illegible]
రాజ [illegible]
[illegible]
[illegible]
రాజ [illegible] పూజించెదన్.



కవితలు

కీ॥శే॥ శంకరగంటి రంగాచార్యులు

కర్మయోగం

పొలంలో పంటపాక
కలిసినట్లు, కలగనటు
పనిలో మనస్సు
లీనమైతే, మగ్నమైతే
మనిషి విలువ పెరుగుతుంది
జగతికి మంచి జరుగుతుంది.

నాడు-నేడు

నాడు
మన మేధావులు
దేశం కోసం
స్వార్థాన్ని
త్యజించారు.
నేడు
మన మేధావులు
స్వార్థం కోసం
దేశాన్ని
త్యజిస్తున్నారు.

మినీ కవిత

ప్రణవంలో పరబ్రహ్మంలా,
పరమాణువులో ప్రచండ శక్తిలా,
బీజంలో వట మహా మహీజంలా
మినీకవితలో
అణగి ఉంటుంది
అనంతమైన
స్ఫూర్తి.

ఇప్పటి కవనం

ఇప్పటి కవనపు
ఇతివృత్తమునకు
ప్రతిదీ కేంద్రమై పోయెను!
పరిధి లేనే లేదాయెను॥

సామ్యం

పిల్లవాడు
పండుతిని
విత్తనాన్ని
పారవేసాడు.
పెద్దవాడు
ఉద్గ్రంథం చదివి
ఉపదేశాన్ని
జారవిడుస్తాడు.

భేదం

ఆకాశాన్ని నమ్ముకుని
ఇంట్లో వుండిన మంచి ధాన్యాన్ని
మట్టిలో చల్లిపోసి
ప్రశాంతితో వుండే ఉదారుడు
హాలికుడు.
అవకాశాన్ని నమ్ముకుని
మంట్లో పండిన మంచి ధాన్యాన్ని
ఇంట్లో దాచేసి
అశాంతితో మండే క్రూరుడు
వరకుడు.

మందార మాల

ఆంధ్రికి అనర్ఘ మణిహారం—ఆంధ్ర పురాణం

డా॥ అయ్యల సోమయాజుల గోపాలరావు

బుధులెల్లన్ నుతియింప నాంధ్ర చరితల్
పూర్వోత్తమార్గంబునన్
సుధలందించ రచించె దివ్యకవితా శోభాయ
మానుండు శ్రీ
మధునాపంతుల వంశమండనుడు శ్రీ
మత్సత్యనారాయణుం
డుధరన్ కీర్తి వహింపనాదు కయిమోడ్పుల్
తత్కవిస్వామికిన్

అభినవపోతన్న వరదన్న అభినవ నన్నయ మధునా పంతులకు సమర్పించిన కైమోడ్పు ఇది.

ఆంధ్రత్వ మాంధ్ర భాషాచ.. నల్పస్య తపసః ఫలం అన్న అప్పయ దీక్షితుని మార్గంలో—

తెలుగునాటబుట్టితిని తెల్గుబిడ్డండ
నైతి తెలుగు మాటలాడ నేర్చి
యుంటి తెల్గుబాసను ఉచితవిజ్ఞానంబు
బడయగంటి తృప్తిపడుచునుంటి

అన్న తెలుగు కవి మధునాపంతుల మరిలేరంటే వెన్ను విరిగినట్లు అనిపిస్తుంది.

ఆంధ్ర రచయితగా ఆంధ్ర సంపాదకునిగా—ఆంధ్ర పురాణ కర్తగా ఆంధ్ర కల్హణునిగా—అద్యతనాంధ్ర కవి శేఖరునిగా ఆంధ్ర దేశానికి, జాతికి, భాషకూ అపూర్వసేవ లందించిన కళాప్రపూర్ణులు వారు.

పదవ ఏటనే మామయ్య ఓలేటి వెంకటరామ శాస్త్రిగారికి పద్యాలలో లేఖ వ్రాసి—'సీ పసితనంపు కవితారీతి పరికించితి...నీవలె పద్దెములునేను రచింపగలేను' అని వారి ప్రశంస గాంచిన శాస్త్రిగారు తొలుత నుంచీ ఆంధ్రాభిమానంతో 'ఆంధ్ర'కుటీరం తొలిపువ్వుగా విశ్వనాథ పీఠికతో 'తోరణం' సమర్పించేరు. షడ్దర్శన సంగ్రహాన్ని-పతంజలి చరిత్రనూ ధన్వంతరి చరిత్రనూ అందించారు. శ్రీహర్షుని రత్నావళినీ భాసుని 'స్వప్న వాసవదత్త'నూ ఆంధ్రీకరించారు. సంస్కృత రూపకం కౌముదీ మహోత్సవాన్ని సంస్కృత ఉభయాభిసారికనూ అనువదించారు. విషాదాంత కథాకావ్యం వసుంధర'ను అనువదించేరు. వీరేశలింగపదాలలో వినిపించేరు. శ్రీఖండ ఖండకావ్యాన్ని ప్రచురించారు. శతకంలో సగమైన 'పంచాశిక'గా పదహారు ప్రసిద్ధ దర్శన సిద్ధాంతా

లను సంగ్రహించి సదాశివ పంచాళికగారూపొందించారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా 'తెలుగు రామాయణాలు' తిరుపతి దేవస్థానం ప్రచురణగా ఏకాఏశి— నన్నయ వ్యాసపీఠం వంటి వ్యాససంకలనాన్ని వెలువరించేరు. మంచన కేయూర బాలచరిత్రను 'సిరి కథా జ్యోతిగా' వచనంలో నిబంధించేరు. బుద్ధుని జీవిత కథను బోధివృక్షం నవలగా—రాయల కొండపీటి ముట్టడిని 'కళ్యాణతార' చిన్న నవలగా రచించేరు. ఇంక వారి వ్యాసాలు అవీ ఇవీ చాలావున్నాయి.

ఎన్ని అసంఖ్యాక రచనలందించినా-మధునా పంతుల వారనగానే ఆంధ్రుల హృదయాలలో మొదట నిలిచేది ఆంధ్ర పురాణం—తరువాత మెదిలేది ఆంధ్రరచయితలునూ.

శాస్త్రిగారి పాండిత్య ప్రతిభలు అసామాన్యమైనవి. తొలిగురువులు తండ్రి సత్యనారాయణమూర్తి గారే. మలిగురువులు మహేంద్రవాడ సుబ్బరామ శాస్త్రివర్యులు. కొద్దికాలం విజయనగర మహారాజ సంస్కృత కళాశాలలో విద్యాభ్యాసం అపై మద్రాసు విశ్వవిద్యాలయంద్వారా 'విద్వాన్' పట్టా స్వీకారం. చిన్ననాటినుండి సంస్కృత కావ్యాల మీద ఆదరం-ఆసక్తిగల శాస్త్రిగారికి 'రఘువంశం' అంటే ఓ ప్రత్యేకదృష్టి. ఆ తరువాత ఈ శతాబ్దిలో జాతీయోద్యమకాలంలో వెలువడిన ఆంధ్ర పేరులో—ఆంధ్ర ప్రశస్తివంటి ఖండకావ్యాలు రాణాప్రతాపసింహచరిత్ర శివభారతం వంటి ప్రౌఢకావ్యాలు శాస్త్రిగారి మనసుకెక్కేయి. బహునాయక కావ్యం 'రఘువంశ' స్ఫూర్తితో బహునాయక పర్వవిరాజితం ఆంధ్రపురాణాల రచనకు పూనుకున్నారు.

"తొమ్మిది పర్వాలే ఎందుకు రచించారు? అన్న ప్రశ్నకు మధునాపంతుల వారి సమన్వయం ఇలావుంది—"ఆంధ్రుల అభిమాన గ్రంథం భారతం 18 పర్వాలు దానిలో సగం 9 కదా! అంతేకాదు-మా ఇలవేల్పు కామేశ్వరి. అమెకిష్టమైన సంఖ్య 96 కాబట్టి నవపర్వ సంపుటంగా సంతరించేను."

ఆంధ్రపురాణం-ఆంధ్రవాఙ్మయ సరస్వతికి అనర్ఘ మణిహారం. హాలుహాలరాజునుండి విజయరాఘవనాయకునివరకూ, గుణాఢ్యునినుండి చేమకూర వరకూ రాజుల కవుల రసవచ్చరిత్ర ఘట్టములు స్ఫటికములు-పగడములవలె పర్యాయ గ్రథనశోభతో భూష్యభూషకభావమునొందియున్న తీరులో అందించిన మహాకావ్యం ఆంధ్రపురాణం. "ముడిచరిత్రనొక నవనవోజ్జ్వల భావాకృతిగా రూపొందించుట శాస్త్రిగారి రచనాశిల్ప వైదగ్ధ్య విశేష"మన్నారు ప్రముఖ చరిత్ర పరిశోధకులు మల్లంపల్లి సోమశేఖరశర్మగారు.

ఆంధ్రపురాణం తెలుగునేల నేలిన పూర్వరాజన్యుల చరిత్రమేకాదు నన్నయాది కవితా గుణాఢ్యుల కావ్యజీవితాలకు ఛందస్సుందరమైన రసవత్కవితా రూపంకూడా॥ అని, పద్యాన్ని ద్వేషించేవాళ్ళచేతకూడా ఓహో అనిపించుకున్న ఛందస్సుందరమైన కావ్యం'అని సహృదయ విమర్శకులచేత అక్షరగండపెండేరాలు వేయించుకున్న మధురకవులు మధునాపంతుల వారు. కథా కల్పనలో కవులకు స్వాతంత్ర్యం ఇవ్వరు విమర్శకులు.

యత్స్యాత్ అనుచితం వస్తు నామకస్య
రసస్యవా।
అవశ్యం తత్పరిత్యాజ్యం అన్యథావా ప్రపల్ల
యేత్'

అని సంస్కృతాలంకారికులంటే—

'Minor deviation from historical truth are not uncommon features of historical Verse' అంటారు K. D. Ghosh.

శాస్త్రిగారు దీని కనుగుణం గానే 'శాలరాజు సారంగధరుడు' కథను—రాయలు అప్పాజీ గుడ్లు పెరికించెనన్న కథను-బంధితుడై ఢిల్లీకి కొనిపోబడిన ప్రతాపరుద్రుని యుగంధరుడు తిరిగి తీసుకు వచ్చెనన్న కథను చారిత్రకులామోదించవని వదిలినారు. శునశ్శేఫుని కథలో ఆంధ్రజాతి శపించబడిన జాతి. పౌరాణికులామోదించునది. ఆంధ్రులేలిన దేశమాంధ్రదేశమని చారిత్రకులామోదిస్తారు. శాసనవృత్తాంతాన్ని తొలగించి విశ్వామిత్రుడు క్షత్రియుడు కాబట్టి అతని పుత్రులే ఆంధ్ర రాజ్య స్థాపకులు కావలెనన్న అంతరార్థంతో రచించేనంటారు శాస్త్రిగారు. మరో ముఖ్యమైన మార్పు—హాలుడు భార్య అపహసించుటవలన సంస్కృతభాష నభ్యసించెననికాక, విజ్ఞానవంతమైన భాష కాబట్టి సంస్కృతభాషపై ఆసక్తి పెరిగినట్లు మార్చి హాలునిపాత్ర కుదాత్తత చేకూర్చేరు.

భూర్జ పత్రాలపై రక్తాక్షరాలతో పైశాచీ ప్రాకృతంలో గుణాఢ్యుడు రచించిన బృహత్కథను హాలుడు నిరాకరిస్తూ ఇలా అంటాడు....

'త్రోచిన తీరు మెచ్చవలదో, వెలసేయక
పెంపకొన్న యీ
వాచనికై కమన్ మొగము వాచితిమే! కృతి
తోలి జాన పై
కాచిగ వ్రాత-రక్తముగ సాగిన భూర్జర
పత్ర సంతతుల్
మా చవిగావు. మీ యటుకులం బెదపుచ్చ్వల
కిందు తిండిగన్'—

గుణాఢ్యుడు కృతినిచ్చి కావ్యటీక చేయ దలచినాడు—

'జాపిరి నేండ్లుగా బహువిధంబుల నోచితి
భక్త మాంసముల్
చేవితిం గమ్మనై రుచుల దెల్లగు పీయుచు
హోర మ క్తప
జాటపి తిండికందు గొని పట్టితి? పాపక!
వాడి వాలుకల్
చాచుము! తృప్త పీక్షణములంద! యంపుము
పేద పండితున్—

సౌజన్యంబున మేకతోలు మెయి నావ్రాదించు
కొన్నయీట్టి
రాజుల్ రాజులు రు—బెబ్బులులు. వీరా
మాత్రమ స్వేద పా
థోజలంబు హరించువారు! కృతియిత్తున్నొచ్చి
కైకోగదే
నీజిహ్వా గ్రముచెన్ ధనంజయుడ : రాజీం
పంజిర స్థాయిగన్
మీసలతేనియల్ విసవు మెచ్చులు, నచ్చము
గాని కౌగిపల
వోసపు హాసుకల్, మొగము ముందర
నవ్వులు నొల్కబోసి వి
శ్వాస కృతజ్ఞతా హ్మాపదూషావృతకల్ దిగ
ద్రోసి ఉక్తితో
ల్లాసము దీర్చు నొక్క కృపులా! కవితాకళ
సుద్ధరించుటల్'

ఇలా ఈ పట్టమంతా హ్మాసహాస్య గణినిని ఛిదదోసిని గుప్త చేస్తుంది.

నన్నయ్యరచన రెండున్నర పర్వాలతో ఆగిపోడానికి కారణాలు ఎన్నో చెప్పేరు చరిత్రకారులు—కవి—జీవితచరిత్రకారులు. కానీ మధుర

వంతులవారి ఊహే వేరు. వ్యాసభారతం కాటి యాకు కట్టుగా కట్టడంలో ఆ రహస్యాన్ని నిక్షేపించారు.

లలితములైన భాస్కరుని జ్వాలలనిల్లెడి ప్రాక్
తాటియా
కుంత్రపతి మూలభారతము కొంత దిగంబడి
మూడు పర్వముల్
కలిగినదాని కట్టి యెడగా విడగొట్టుచు
వ్యాసపీఠిపై
నిలుపబడ్డందె యొక్కొ రమణీయత కన్పడ
పట్టె గంటమున్

రఘునాథరాయలు మధురవీరప్ప నాయకుణ్ణి పరిహసిస్తూ —

'వీరెవ్వరయ్య మధురమ
హారాజులె! యిట్లు క్ష్మాపణులయి పట్టుపెడన్
వీరికి వంసెనె యని ఘ
స్మేదము ఖుడు వానిలోన జీవము సిలిపెన్'

ఆనడంలో అభినవ నన్నయ్య నన్నెయ్యను తలపింపజేస్తారు.

పద్యము చెప్పగా కులముపట్టను నీదగు పేరు
చెప్పినన్
గద్యముగూడ పద్యమయి గర్వముతో
పరువెత్తు జూచితే
పద్యమయారె నీ కవిత, పంత్రము నీదగు
మాట చెల్లరే
భావ్యము నీదుబాస, సరిగా వచియించితినా
కవీశ్వరా!

అన్న కళాపధాని వేలూరివారి ప్రశంస మధునాపంతుల వారి ప్రతిభకు దర్పణం

చరిత్రలోని సత్యానికీ — కావ్యంలో రామణీయకాన్ని పెనవేసుకున్న మధురకావ్యం కాబట్టే. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ—ఉత్తమ గ్రంథ బహుమతి పురస్కృతి నందించింది. అందుకే మహాకవి మధునాపంతులను ఆంధ్ర విశ్వకళా పరిషత్తు కళాప్రపూర్ణునిగా సంభావించింది.

ఇటీవల కడిమెళ్ల వరప్రసాద శతావధాని — కళాప్రపూర్ణ మధునాపంతులవారి జీవిత చరిత్రను 'మధు జీవనము' పేర పద్య కావ్యంగా అపూర్వ కల్పనా మహనీయంగా చిత్రించారు.

అందులో ఆంధ్ర పురాణాన్ని - వాల్మీకి వ్యాసుల మొదలు—సంస్కృతాంధ్ర మహాకవులందరూ ప్రస్తుతించేటట్టూ- శ్రీశ్రీ కూడా —

'ఏ దేశ చరితమయ్యును నా దేశము కూడ
గర్వకారణమనుచున్
వాదాడితిగాని, యోరా దీనిని జూచి మిగుల
యచ్చెరువడితిన్
తేదీలు దస్తావేజులు, కాదంటిని చరితమన్న
గానీయదే మ
యా వ్యష్టిని నడిపింపగ సాధించెను ప్రాంతి

అనడం రమ్యమూ హృద్యమూ
నందకరం.

శరన్మండలి వ్యవస్థాపకులై సాహితీవేత్తలకు ఏటా పురస్కారాన్ని అందించే మధునాపంతులవారు ఏమేటి శరన్మండలి నాడే స్వర్గస్థులు కావడం ఆయన అభినవ నన్నయ కావడమే!

రాజరాజు నన్నయను గూర్చి —

అన్నా! నన్నయ! మాకు దిక్కయియుంటివయ్యా!
లేదు తాలేదు నీ

వెన్నెలదే మనసీమ మసివిదవపోయా; వేరె
సౌ మాజ్య నం
వన్నెస్థానానికి నంపేవ మన లేస్మృత్వా
జన్తే మేమంది
వెన్నెలదే మనబాసియుండుడ కపోయా
మొగ్గకాంచుచుతన్''

అన్నట్లే మనమూ మధునపంతుల వారితో అందాం అలాగే భావిద్దాం.

ఆంధ్రభారతం వున్నంతవరకు—గోదావరి ప్రవహించినంతవరకు—ఆంధ్రపురాణం మనతోన వుంటుంది. మధునాపంతుల మనతోనే వుంటారు.

సుకవి జీవించు ప్రజల నాలుకలయందు-
జయంతి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః
నాస్తి తేషాం యశఃకాయే జరామరణజం భ
యమ్''

తెలుగు లెక్చరర్,
ఎం.ఆర్. ప్రభుత్వ సంస్కృత కళాశాల,
విజయనగరం-531 202.

శ్రీశ్రీ సాహిత్యంలో సమాజం

బి.వి.యస్. సత్యనారాయణ

బరంపురంలో మాట్లాడుకొంటున్నప్పుడో, కాకినాడ నవ్యసాహిత్య పరిషత్తులోనో, విశాఖ ...ణం పీపుల్లో ఉదయిని సంచికలు పట్టుకు తిరుగుతున్నప్పుడో, చెన్నపట్టణపు సముద్రతీరంలోనో ..

సాహిత్యమే సర్వస్వములా అనుకొని
ఆకలి నిద్రా లేక
ఎక్కడ ఉన్నామో, ఎక్కడకు పోతామో
తెలియని

ఎక్కడికో పోతున్న'' సమయంలో
''రెక్కపట్టి నిలబెట్టి లోకం
ఎన్నెన్ని దుస్సహదృశ్యాలు చూపించిందో''
కాని

బాధాసర్ప దష్టులార
దగా పడిన తమ్ములార!
మీ బాధలు నేనెరుగుదును—అని

ఎంతో ఆవేదన చెందిన శ్రీశ్రీ

'ఏడవకం డేడవకండి''

అని సానుభూతి చూపించాడు.

లోకంలా శ్రీశ్రీ చూపించిన దృశ్యాలు తన మనసుని కదలించి వేశాయి. వాటిలో—

''కూటికోసం, కూలికోసం
పట్టణంలో బ్రతుకుదామని
తల్లిమాటలు చెవిని పెట్టక
బయలుదేరిన బాటసారి'' కళేబరం

అలాగే—

దారిప్రక్క చెట్టు క్రింద
ఆరిన కుంపటి విధాన
ఏళ్ళు ముదిరి కీళ్ళు కదలి
బతుకంటే కోర్కె సడలి
పక్కనున్న బండరాతి
పగిదిగనే పడి ఉన్న'' అవ్వ

''అలకలన్నీ అట్ట కట్టిన
బొమికలన్నీ ప్రోవు పట్టిన
కాగితం వలె పలచబారిన''
వెర్రివాడ, కుర్రవాడ

యిలా ఎందరో హీనులు, దీనులు కనిపించారు. దానితో సమాజాన్ని పరిశీలించ సాగిన శ్రీశ్రీకి సమాజం వ్యక్తుల పట్ల ప్రవర్తిస్తున్న తీరు ఆశ్చర్యాన్ని కలిగించింది. అది ''అంశ/'' అన్న గేయ ఖండికలో సూటిగా చెప్పారు మహాకవి శ్రీశ్రీ

'నిప్పులు చిమ్ముకుంటూ
నింగికి నేనెగిరి పోతే
నిబిడాశ్చర్యంతో వీరు
నెత్తురు క్రక్కుకొంటూ
నేలకు నే రాలిపోతే
నిర్దాక్షిణ్యంగా వీరే ...'

సమాజంలో ఉన్నత స్థితికి ఎదిగిన వ్యక్తిని చూసి దాసోహమనే సమాజం పతనమైన వ్యక్తిని చూసి ఎంతో నీచంగా చూస్తూ నిర్దాక్షిణ్యంగా విడిచి పెట్టేస్తుందని శ్రీశ్రీ ఈ మినీ కవితలో వివరించాడు. ఇది శ్రీశ్రీ గుండెల్లో సూటిగా నాటి నట్టి, సమాజంలో కనిపిస్తున్న దుస్థితి.

దీనిని బట్టి సమాజంలో రెండువర్గాల వారున్నట్టు గ్రహించి ఉండొచ్చు. అందులో ఒకరు

'వర్ధించిన విస్తరే జీవితమైన అదృష్టవంతులు' రెండవవారు.

'ఒక్కొక్కనూరు విస్తరే దొరకనివారు' మొదటివర్గం వారికి 'మంచికి చెడుకి నడుమ కంచు గోడలున్నాయి'

రెండోవర్గం వారికి 'గోడలులేవు'

'ఉన్నచోట దాటను మాకు ఇంకా వెనక్కి పోతామంటారు కూడా' మొదటివర్గం వారు 'ముందుకు పోతాం మేము. ప్రపంచం మా వెంట వస్తుంది' అంటారు రెండోవర్గంవారు.

'అభిప్రాయాలు మార్చుకొని
సుఖాలు కామించే వాళ్ళు'
మొదటి వర్గం

'అభిప్రాయాలకోసం
బాధలు లక్ష్యపెట్టని వాళ్ళు'
రెండవ వర్గం

ఇలా సమాజంలోని రెండు వర్గాలలోని వ్యత్యాసాన్ని గమనించిన శ్రీశ్రీ

'దొంగలంజకొడుకులవలే మెసలే ఈ
ధూర్తలోకం లో పలబడ జాలక
తలవంచుక వెళిపోయిన నేస్తం'
అడుగడుగునా పొడసూపే
అనేకానేక శత్రువులతో
పొంచి చీకట్లో కరవజూచే
వంచకాల ఈ లోకంతో పొసగక'

వెళిపోయిన నేస్తం కొంపెల్ల జనార్ధనరావు యొక్క 'సాహసం ఒక ఉదాహరణ'గా 'జీవితం ఒక ఒరవడి'గా తీసుకొని ఈ నిరాశామయ లోకంలో కదన శంఖం పూరించాడు శ్రీశ్రీ

ఈ నిరాశామయ లోకంలో—

'పసుపు కత్తె రాక్షసరతిలో
అర్ధ నిమీలిత నేత్రాల
భయంకర బాధల పాటల పల్లవి
ఉరితీయబడ్డ శిరస్సు చెప్పిన రహస్యం
ఉన్మాది మనస్సినీవాలిలో
ఘూకం కేకా, భేకం బాకా

సమ్మె కట్టిన కూలీల భార్యల బిడ్డల
ఆకలి చీకటి బిచ్చం
హాహాకారం ఆర్తారావం

మొదలైన వెన్నో దృశ్యాలు కనిపించాయి. పతితులు భ్రష్టులు, బాధాసర్పదష్టులు, ధనదేవత రథచక్రపు పరుసులలో పడి నలిగిన దీనులు హీనులు కూడులేని, గూడులేని, పశువులు, భిక్షువులు... ఇలా... ఇలా... ఎందరో... మరెందరో... కనిపించారు.

ప్రపంచదేశాల చరిత్రల నన్నింటిని పరిశీలించిన శ్రీ శ్రీ

''ఏ దేశ చరిత్రచూసినా
ఏమున్నది గర్వకారణ'' మని పెదవి విరిచి

''నరజాతి చరిత్ర సమస్తం
పరపీడన పరాయణత్వ''మని

''రణరక్త ప్రవాహసిక్త''మని
దరిద్రులను కాల్చుకు తినడమని

''బలవంతులు దుర్బలజాతిని
బానిసలను గావించార''ని గ్రహించాడు

''హతాశులైన జన సందోహం
అసహాయుల హాహాకారం
చరిత్రలో మూల్గుతున్నవి''ని గమనించాడు.

''బలవంతుల దౌర్జన్యాలూ

ధనవంతుల పన్నాగాలూ'' యికముందు కొనసాగకూడదని, నైలునదీ నాగరికతలో సామాన్యుని జీవన విధానం, తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలు, సామ్రాజ్యపు దండయాత్రలో సాహసించిన సామాన్యులు, ప్రభువు పల్లకిమోసిన బోయీలు — వీళ్ళగాథలు తిరగదిద్దాలనీ, అదే నిజమైన చరిత్రఅనీ, సామ్యవాద సిద్ధాంతాన్ని మహాప్రస్థానంలో ప్రస్తావించిన ప్రవచించిన మహాకవి శ్రీశ్రీ.

సమసమాజ వ్యవస్థకు ప్రతీకగా నిలిచే

''ఆకాశపు దారులంట
జగన్నాథుని రథచక్రాల్
రథ చక్ర ప్రళయ ఘోష''ను

''ఘూకార్గం పట్టిస్తాను
భూకంపం పుట్టిస్తాను'' అని అభయ
హస్తం అందిస్తాడు మహాకవి శ్రీశ్రీ.

సమాజంలోని దీనుల పట్ల, హీనుల పట్ల దగా పడిన తమ్ముల పట్ల ప్రేమ హస్తం చూపి, సానుభూతి చూపి

''ఏడవకండేడవకండి'' అని సముదాయించవలసిన బాధ్యత మింకతా సమాజంపైన ఉందని ఉద్బోధించాడు శ్రీశ్రీ ఇప్పుడే,

''స్వాతంత్ర్యం
సమ భావం
సౌభ్రాత్రం
సౌహార్దం

పునాదులై ఇళ్ళు లేచే ''నవ నవ కమ్యూనిస్టు సమాజాన్ని శ్రీశ్రీ ఆగించారని శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి (సారస్వత వివేచన) అన్నారు.

కమ్యూనిస్ట్ సమాజాన్ని ఆశించిన శ్రీశ్రీ —

''కుక్కపిల్లా
అగ్గిపుల్లా
సబ్బుబిళ్ళా
హీనంగా చూడకు దేన్నీ
కవితా మయమేనోయ్ అన్నీ'

''అని అతి సామాన్యమైన వస్తువుల్ని కూడా ఉన్నతమైన వాటిగానే భావించాడు. సామాన్యుడే అతని కవితకు ఆధారమైనాడు. సామాన్యుని అభ్యుదయాన్ని కాంక్షించాడు.

అప్పుడే—

''ఏవో
ఏవేవో ఎవేవో ఘోషలు''

వినబడ్డాయి. విని కనికి

''పువమి ఎల్లికి
పురుటి నొప్పులు
కొత్త సృష్టిని స్ఫురింపించాయి''
క్రొన్నెత్తురు నించిన యువ యోధులు
'జగమంతా బలిపెత్తర్ది' గాచించిన నాడే
''రజాతికి పరివర్తన'గా
'అభ్యుదయం' గా కనిపించాయి.

అందుకే

'మరో ప్రపంచం
మరో ప్రపంచం
మరో ప్రపంచం పిలిచింది
పదండి ముందుకు
పదండి తోసుకు
పోదాం. పోదాం పైపైకి !'

అని యువశక్తిని మేల్కొలిపాడు. యువశక్తి తరంగమై కదలాలని, వరదలా ముందుకు రావాలని కోరతాడు. అప్పుడే సమాజంలో ఉన్నత అట్టడుగు వర్గాలు అనే భేదం లేకుండా పోతుందని అంటూ మహ కవి శ్రీశ్రీ 'ఓ' అనే కవితలో ఈ పాదాల్లో ఇలా అంటాడు.

'ఓహో తరంగమా కదలు కదలు
నీ ఉంవెత్తు వరదలో నిమ్నోన్నతాలు
కరగు, కరగు'

అయితే—

'ఐక్యం అన్నింటికీ మూలం' అంటాడు ఆ ఐదుకు వ్యక్తికి ఐమూపచనం శక్తి' అంటాడు. వ్యక్తులందరూ కలిసి ఒక శక్తిగా రూపుదిద్దుకున్న సమాజం కావాలి.

'మన దారే మానవజాతి' అనే సమాజం కావాలి. అనాడే 'జనావళికి శుభం పూచి

శాంతి, శాంతి, శాంతి, శాంతి
జగమంతా జయిస్తుంది'

అని అటువంటి సమాజం కోసం కలలుగన్నాడు మహాకవి

కష్టే ఫలి యని, శ్రమయేవ జయతే అని నాటి నుండి నేటి వరకు శ్రమ శక్తికే ఉన్నత స్థానం యివ్వబడింది.

'త్రిలోకాలలో
త్రికాలాలలో
శ్రమైక జీవన సౌందర్యానికి
సమానమైనది లేనే లేదని'

సమాజానికి చాటి చెప్పాడు శ్రీశ్రీ.

'కదిలేది కదలించేదీ
మారేదీ మార్పించేదీ
పాడేది పాడించేదీ
పెనునిద్దుర వదిలించేదీ
మును ముందుకు సాగించేదీ
పరిపూర్ణపు బ్రతుకిచ్చేదీ'

శ్రమైక జీవన సౌందర్యమేనని, అదే నవ శకానికి నాంది అంటాడు మహాకవి. అది సమా

జాతీయాభివృద్ధికి మూలకారణ మనస్తత్వమనే ఉద్దేశ్యం. అందుకే 'ప్రగతి ప్రపంచనీతి' అంటారు

16–3–43/సి,
గుబ్బ వీధి, గవరపాలెం,
అనకాపల్లి–531 002,
విశాఖ జిల్లా.

రాయప్రోలు సాహితీ వ్యక్తిత్వం

మాదిరాజు రంగారావు

తెలుగు సాహిత్య ప్రపంచంలో అభినవ కవితా బింబం రాయప్రోలు. కవిత్వాన్ని తపస్సుగా భావించిన మనీషి. చరిత్రలో ఎన్నో ఆఘాతవిఘాతాలకు తట్టుకొని నిలిచిన ఆర్ష సంస్కృతికి చెందిన సంప్రదాయ శక్తి భూమికగా, ఆంగ్ల విద్యా ప్రభావంగా సమకాలీన జీవితానుభవంతో సంస్కరణ వ్యాసంగంలో సంపన్నమైన మనస్వి. రాజకీయ చైతన్యం స్వాతంత్ర్యాభిలాష స్వేచ్ఛా ప్రకటనంతో మారే సమాజంలో అకాలానికవసరమైన మార్పులకు విముఖంగాక నవ్య పథ ప్రదర్శకుడు. కవిత్వాన్ని తాత్త్వికతలంపై నిలిపినా, రచనలో అంతరంగ సౌందర్యాన్ని అభిలషిస్తూ, సామాజిక తలంపై ఆవశ్యకమైన మార్పుల్ని గుర్తిస్తూ, స్వాగతం పలికిన వైతాళికుడు. ఆధునిక సాహిత్యంలో ఈయన సాహితీ వ్యక్తిత్వం, అత్యంతమూ ప్రభావోపేతమైంది. ఆ సంప్రదాయ మార్గానికి నవ్యత్వాన్ని సంతరింప జేసి అభినవ రూపాన్ని సిద్ధింపజేసింది.

మొదట్లో ఈ వ్యక్తిత్వం స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో, దేశభక్తి భావనతో ప్రకాశించింది. జాతి సంస్కృతి పట్ల బాధ్యతను ప్రదర్శించి, గర్వాభిమానాన్ని వెలిగించింది. ఈయన కవిత్వం ఉద్యమతలంపై 'చేవ పదాలతో ఆకర్షించింది. పాట శైలితో జనామోదాన్ని పొందింది. అమరావతి పట్టణంలో బౌద్ధులు విశ్వవిద్యాలయం స్థాపించిన నాటి చేతనోన్మేషంతో కాంతిసీమంతా కాక పెట్టిన కాకతీయుల కదన పొందికతో స్మరించే ఉత్సాహ సంరంభంతో తరంగితమైన వీరాన్ని ప్రబోధించింది. ఇది ఆధునిక కవిత్వంలో తెలుగు కవిత్వానికి అరుణరేఖ.

ఈయనలో సమకాలీన ఉద్యమాల ప్రేరణ ఉంది. తెలుగు దనంపై మమకారంతోను, ఆర్ష సంస్కృతిపై అభిమానంతో సమస్యల పట్ల స్వతంత్రమైన ఆలోచనా ప్రపంచంలో తెలుగు సాహిత్యం ఈయన రచనలో మలుపు తిరిగింది యువతరాన్ని సృజనాత్మక శిల్పంతో ఉత్తమమైన విలువల వైపుకు ఉన్నతమైన లక్ష్యం వైపు ఉన్ముఖుల చేసింది.

పాశ్చాత్య భావప్రసారానికి లోనైనప్పటికీ భారతీయ వేదాంతం ఈయన మానసిక ప్రపంచానికి మౌలికమైన జీవరూపంగా ఉంది. ఇది చివరిదాకా నిలిచి స్థిరపడింది. 'పాతగుడ్డలు పార వైతుము కొత్త గుడ్డలు కట్టుకొందుము' చావు బతుకుల సత్యమింతే: "వాసాంసి జీర్ణాని యథావిహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి। తథా శరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి నవాని దేహీ'' (గీత—II.

22) ఇంకా "నీవారాగ్రము మాత్ర సూక్ష్మ మయి హృత్పద్మాంతర మధ్యస్థలీలా విద్యుద్విభలోని జీవుని మొగల్ దర్శించి"— హృదంతిక కోశమున నీవార శూకాగ్రముగ మెరసె తపస్సమున్— దీనికి నీవారశూక వత్తన్వీ పీతా భాస్వత్యణూపమా' ఇత్యాదిగా ఎన్నో ఉపనిషద్భావ వీచికలు ఈయన రచనలో వివృతమైనాయి. ఈయన తాత్త్విక చింతన ప్రధానంగా భారతీయ వేదాంత భావనాత్మకమైంది.

మహేంద్రమహి బలమైన ప్రభావం. ఈయనలో దివ్యశక్తితో అతీంద్రియ భావనతో ప్రేరేపితమైన చింతనలో, ప్రేమతత్త్వ స్వరూపానికి నవ నవోన్మేషాన్ని చేకూర్చింది. ఇది ఈయన సాహితీ వ్యక్తిత్వానికి అంతరమైన ఆధారశక్తి కేంద్రం.

ఇది ఇట్లా ఉంచి, సామాజిక అంశాలపై ఎన్నో వాస్తవాలు చేసి చుట్టూ తిరిగే సిద్ధాంతాన్నో, రచనలో విశ్లేషణ కనబడుతాయి. ఇవి సంస్కరణకు చెందినవి కావచ్చు, మార్పుకు దారి తీసేవి కావచ్చు, కేవలం నిలుపులకు చెందినవి కావచ్చు- ఉదాహరణకు వర్తమానపత్రికలో కన్పించిన ఒక స్త్రీ ఆహూతికి హృదయ స్పందన రూపమే స్నేహలత కావ్యం. ఇతివృత్తం. ఈనాటికీ నిలిచిఉన్న కన్యక వరశుల్కం. 'కన్నియను పెండ్లి యాడునో!తండ్రి అర్పణము చేయు శుల్కాదివ్యాపారనను పెండ్లి యాడునో!' అని ఆవేదనతో ప్రశ్నించడం జరిగింది. దీని వెనుక జీవితానుభవ పరామర్శ, తత్త్వాన్వేషణం ఉంది. లలిత రత్నకంకణం ఆనందమతి సుశీలా కుమారి కష్ట మరి స్నేహలత మొదలైన కావ్యాల్లోని పాత్రలన్నీ నిత్య జీవితంలో తటస్థపడే సంఘటనలకే ఇవి సమకాలీన జీవితానుభవం చేసి పరిపుష్టమైనవి. సంస్కరణకీ సంప్రదాయ హృదయాన్ని ప్రతిబింబింపచేసిన, ఈ కృతుల్లో వస్తుచరణాల

ఆదర్శ రూపం. ఆనాటి ఉద్యమంతుల్లో బాగా ఆకర్షించాయి. వీటి నిర్వహణ రూపం అధునిక భావజాలంతో. సమాహితమైంది. ఇతివృత్తంలో పోయే పోకడలు, తీసుకున్న మలుపులు మార్పుకు సంకేతమైనాయి. అభివ్యక్తిలో నవ్యత. ప్రసన్నమైన శైలి, మధురమైనాయి. పద సంయోజనం, అర్థంలో మార్దవం—అభినవ రూపానికి ప్రాతినిధ్యం వహించాయి. సహజ చరిత్రలో పరిస్థితుల ప్రభావం చేత వచ్చే, మార్పులకనుగుణంగా ప్రసరించే ఆలోచనలకు, నిజయమైన సాహిత్యరూపమానికి రాయప్రోలు స్పందన శక్తిగా కనిపించాడు, అటు కావ్యరమణీయకతతో పాటు ఇటు సామాజిక స్పందన కలిసి రూపొందింది, పట్టుమంచి వంటి తీరు విమర్శకుల ఒరపిడికి నిలచిం దీనిని సాహిత్యం, కట్ట మంచి — టల్లో His imaginative gifts are of a high order and his power of phrese is remark-ble almost unique', (ఉత్తరం—26–5–1919) త్రిణకంకణం -1066 ..ఆవిర్భవమై చరిత్ర గతిని బట్టి సామాజిక రూపం, కాలధర్మాన్ని బట్టి లోక ప్రవృత్తి మారడం సహజం. దీనితో పాటు సాహిత్యం కూడా మారుతుందన్న వాస్తవాన్ని గుర్తించడం ఈయన దూరదృష్టికి సంకేతం రాయప్రోలు సాహిత్యం—సంప్రదాయ మౌలికతను రక్షిస్తూనే, క్షుణ్ణమైన మార్గంలో కాకుండా స్వతంత్రమైన ఆలోచనా పథంలో ప్రత్యేకతను పొందింది. ఈయనలో ఉన్న ఈ ప్రవృత్తే మొదట్లో ఆవ కవితా మార్గంనుండి నవ్యతకి కారణమైంది. స్వతంత్ర మార్గంలో, నవ్యమైన భావచిత్రాలతో పదబంధాలతో భావస్ఫూర్తికి ఆధునిక సాహిత్యానికి నిబద్ధమైంది

జీవితంలో కలిగే సాహిత్య అనుభవాలను. ఎక్కడో ఉండే తత్త్వ ప్రపంచం అపరిమిత జీవనమై

వికసిస్తుంది. తత్త్వం—సాహిత్యం రెండూ పరస్పరాశ్రయాలు. అన్యోన్యపోషకాలు. జీవితంలో వికాసస్థితులకు దోహదకారులు. తత్త్వపథంలోని హేతుగుణం అన్వేషణ దర్శనం అనేవి. కవిత్వంలోని రామణీయకతకు ఉదాత్తమైన ప్రయోజన రూపాన్నిస్తాయి.

ఈ దోరణిలో ప్రేమతత్త్వం విశిష్టపథంలో ప్రవర్తిల్లింది. అంతఃకరణ సౌందర్యం—ప్రకృతి తాదాత్మ్యం—చైతన్యం—ఆత్మ అనేవి, ఈయన రచనలకు వివిధ స్థాయి భేదాలతో తాత్త్వికతను సిద్ధింపజేశాయి. 'నాకు మాత్ర మన్నియు పువ్వులే నాత్మసరణి"—సజీవ సౌకుమార్య సంస్కార గుణాలతో అనేక వ్యక్తిత్వాల్లో ఉండే చేతన ఒక్కటే నన్న, పరమసత్యం వ్యంజితం,

లలిత. తృణకంకణం మొదలుకొని రమ్యాలోకం రూపకవసీతం వరకు జీవితంలో వివిధ దశల్లో, ప్రాణిధర్మమైన ప్రేమపొందే అనేక రూపాలు, హృదయంగమంగా ఆలోచనాత్మకంగా ఆవిష్కృతమైనాయి వ్యాఖ్యాతమైనాయి. జీవ చేతనాత్మకమైన ప్రేమతత్త్వ—పీఠంమైన ప్రాతిపదికపై నిర్వహింపబడింది వాత్సల్యం స్నేహం అనురాగం భక్తి మొదలైన భావదశలచేత ప్రేమ సంప్లుల్లమైంది రాయప్రోలు దృష్టిలో ప్రేమ—శృంగారం సమానార్థకాలు కావు. శృంగారం ...తమైంది. ప్రేమ విస్తృతమైంది—వైకమైంది. స్త్రీ మాతృమూర్తి—సౌందర్యదేవత ప్రేమ స్వరూపిణి మొదలుగా ఆపైన జగన్మాత—శక్తి రూపంగా దర్శితమైంది. మొత్తంమీద భౌతిక మానసిక ఆత్మదశల్లో పరిపూర్ణతకై అన్వేషణ సాగింది. ఈ కారణంగా ధర్మలగ్నమైన మనస్సు మలినం కాని స్వచ్ఛమైన, ప్రేమను పొందే లక్ష్యంతో అమలిన శృంగారతత్త్వం ఆవిష్కృతమైంది. ప్రేమికుల మధ్య అనురాగం భావాత్మకమైన యోగంగాను పరిణమించింది.

ఇంద్రియ స్పర్శలేని, మలిన రహితమైన అపూర్వ ప్రేమభావం కల్పితమైనది. అది పాత్రల మనోభూమికలపై ఎంతో ప్రతిభావంతంగా తీర్చబడింది. ఈ అనురాగధర్మం పవిత్ర్యం—మధురత్వం కలిగి ఉండటం రవికవులంతకూ ఇష్టం. పవిత్ర్యంలో తాత్త్వికత ఉంది మధురత్వంలో రసరామణీయకత ఉంది. ఈవిధంగా రాయప్రోలు తత్త్వం- కావ్యకళ రెండు సువినియోజితమైనాయి. ఇది వృత్త వికాసంలో. కల్పన-భావన-అభివ్యక్తిలో తనదైన ముద్రతో, మధుర శబ్ద సంయోజనం—శిల్ప యోజనా నిర్మాణ రూపాలు. దీని వెనుక ఉండే కవిత్వానికి మూలద్రవ్యాలు. అంతఃకరణాన్ని రంజింపచేసే రసప్రవృత్తి ధ్వని ప్రసారం మొదలైనగా ఆలంకారిక ప్రస్థానం. ఉండనే ఉంది ఈ దృష్టితో ఈ మహాకవి. రచనల్లో 'ఆనంద శోభనము' ఔచితీ వికసితమైంది.

రాయప్రోలు సాహిత్యంలో అంతరంగతత్త్వం ప్రత్యక్షమైన ఇంద్రియార్థమునుండి ప్రేమను. వికారం నుండి పరిపుష్టతను, వికలంనుంచి పరిపూర్ణతను కోరేది—తొలినుండి చివరిదాకా ఈయన సాహిత్య సాధన అంతా ప్రేమపై మమకారమైన. సాహిత్యోదయం కోసమే ఈయన కవిత్వం ప్రేమపై రమణీయమైన నవనీత శిల్పంగా భాసించినది.

ఈ సందర్భంలో రచనలలో ... అర్థ సౌకుమార్యం—వ్యంజకత, హృదయానుబంధం మొదలైనవన్నీ పూర్వాలంకారికులు ప్రశస్తమైన ఆలోచనా రూపాలే. ఇవి ఈ కవి ప్రతిభచేత స్వతంత్రమైన భావోపసంస్కృతిని పొందింది. ఈ కారణంగా అంతఃకరణ తంత్రులను ప్రతి చేసేది. భావ సౌందర్యాన్ని ఆస్వాదితం చేసేది. విహాస్య దేవతా స్థాయిలో ప్రకృతిలో విస్తారవనతో ప్రతిబింబాన్ని ఆవిష్కరించేదిగా ఉంది. ఈ విధంగా తత్త్వ ప్రపంచాన్ని వహిస్తూనే రాయప్రోలు కవిత్వం ప్రసన్నమైన కృతితో సంప్లుల్లమైంది. సౌందర్యమన్నా రసమన్నా ఆనందమన్నా 'ఏకావరణ

జన్మాలే' అన్న కవిమాట కవితారహస్యం పొరల్ని ఒలిచి చూపుతూంది.

రాయప్రోలు కవిత్వం ఎంతో ఉచితమైన కళాసాధనతో పాఠకు రసాస్వాదనా భాగ్యాన్ని పొందింది, సామాజికేతివృత్త స్ఫూర్తి చేత, ప్రయోజన విస్తృతిని వహించింది. కవి దృష్టిలో హితమంటే మనోహారమైన కర్మలు కర్తవ్యంతమూ ప్రియమైంది. ఇది పూర్వం ప్రసక్తమైన విధంగా ఆకారంలేని కవనంలేని వికలంగాని రూపంతో ప్రసన్నమైంది రమణీయమైంది. ఆ పైన సంపూర్ణమైంది పరిపూర్ణత సంభవించేది. దీని కోసమే ఈయన కవిత్వ సాధన ఈ సాధనలో ప్రతిభాస్పర్శచేత రమణీయమైన కల్పన, మనోహరమైనభావ బంధురత, మధురమైన శబ్దానుస్మృతి పలికించి. ఈ మార్గంలో రాయప్రోలు సాహితీ వ్యక్తిత్వం ప్రసిద్ధమైన ఆలంకారిక మార్గాన్ని వదలకుండా స్వతంత్రమైన భావోపస్కృతిని పొందింది.

ఈయన ఆశీర్వాదాలు కొన్ని ఈనాటి సంక్షుభిత సమాజ స్థితికి బాగా అనువర్తిస్తాయి. ఈయన దృష్టిలో మతం దైవాన్ని సమీపింపజేసే ఉత్తమ సాధనం, మానవత్వాన్ని కోల్పోజేయటం హరణీయం కాదు.

'రాష్ట్రి రాష్ట్రి దురాక్రమణమున్
మత మతాంతర మత్సరంబులన్
ప్రేమమయ మగు విశ్వమానవ
గర్భమే గాయాలు పడెను' సమకాలంలో జరిగేది రాక్షస తాండవ ప్రభావమే ప్రేమమయమైన పరనారీ సమాజం అవతరిస్తుందని భవిష్యత్తుపై ఆశ! మానవ సహజం! దీనికి మానవత్వంలో సౌకుమార్య శోభాదులు ప్రసన్నంగా పరిణామం కావాలనే 'చిత్త ప్రసాదన' పొందాలనే రాయప్రోలు ఆకాంక్ష.

దేశ భక్తి ఆర్ష సంస్కృతి పట్ల అభిమానం కుటుంబ జీవితం దాంపత్య భావ—స్త్రీపట్ల ఉదాత్త వైఖరి—కులమతాచారాల నిరసన—సంస్కరణ హృదయం సామాజిక చలనంతో పురోగమన పథం—మానవతా పూర్ణమైన ప్రేమతత్వంలో—ఆధునిక సాహిత్య యుగానికి ప్రాభాత 'హిరణ్మయ ద్వారం మహాకవి రాయప్రోలు అభినవ వ్యక్తిత్వం.

క్వార్టర్ నెం. 14
కాకతీయ విశ్వవిద్యాలయం
వరంగల్—506009



పుస్తక సమీక్ష

వేముగంటి వారి విశిష్ట కృతి

శ్రీమత్ రామానుజ స్తుతి రత్నావళి

తిరునగరి శ్రీనివాస్

ఆధునికాంధ్ర వృద్ధ కవుల్లో ప్రసిద్ధులు ... కేకి ... శ్రీమాన్ వేముగంటి నరసింహాచార్యులుగారి ... విశిష్ట కృతి "శ్రీమత్ రామానుజ స్తుతి రత్నావళి" ఇరవై పద్యాలలో శ్రీ రామానుజుల దివ్యజీవితాన్ని కవిగారు మృదుమధుర శైలిలో వర్ణించారు. ... రాజుల ... 'స్తుతిరత్నావళి' అల్లాణి ... రచన చేయడంలో సిద్ధహస్తులు శ్రీ వేముగంటి. ... మైన శైలిలో ... ఆరాధ్యులు.

శ్రీ రామానుజులు విశిష్టాద్వైతాన్ని స్థాపించి మానవాళిలో కులభేదాన్ని రూపుమాపి, సకల మానవాళి శ్రేయం కోసం ... తిరుమంత్రోప దేశం చేసిన మహోన్నత మూర్తి

శ్రీ ... స్తోత్రం ...

"శ్రీరామానుజ ... తనయా:
శేషాంశ ...
... జనత్
...
... చరితా
...
... చకోరకార్తీక ...
... "

అని స్తుతించారు. ... చకోర కార్తిక చంద్రా" ... ప్రయోగమో!

శ్రీమద్రామానుజులు ... దేశంలోని శ్రీ పెరుంబుదూరులో ... కేశవ ... సుతుడుగా జన్మించారు ఆచార్య వర్యులైన మహాపురుషుల ... న్యాయ ... వైష్ణవ ... గడించారు. ... దేశంలో వైష్ణవ మతాన్ని ... స్థాపించారు. ... అని కవి

"...
పతితేజా ... కారుణ్య ...
...
... నెరదన్"

—అని, విశిష్టాద్వైత మత ... మోక్ష ... చూపిన ... శ్రీ రంగ నాథ కరుణా ... రంగతుంగ ... హృదయ పద్మ ... సారంగమని స్తుతిం చారు.

''చెలిమి బంగారు మెనిమి వన్నెలతోడ
మిసమిసలాడు నెమ్మేను వెలయ
పాదంబు దండముతో జగదంబు గావించు
మోవిపై చిరునవ్వు మొలకలెత్తగ
వినా ఉ మెలికించు కన్నుల [illegible] కలలో
కరుణా [illegible]
సన్యాస దీక్ష [illegible] వెలయించు
కాషాయ పరిధాన [illegible]
చూపరుల మానసమ్ముల [illegible]
సకల చేతన కోటిని సంరక్షించు
ఉత్తమ ధ్యేయ మొప్ప మహోద్యమమ్ము
వెలయ జేసిన శ్రీ యతి కులతిలకు'

— అంటూ కవి శ్రీ మద్రామానుజుల దివ్య మంగళ విగ్రహాన్ని — స్ఫురింపజేస్తూ క్రమంగా వర్ణించారు.

శ్రీ రామానుజులు [illegible] ప్రతిభా ప్రభావంతో భాష్యరచనా విశేష వైభవంతో పరలి శారదాదేవి ప్రసాదించిన శ్రీ భాష్యకార బిరుదంతో భూషితుడైన మహాయోగి. ఆ దివ్యమూర్తి ఆ సేతు శీతా చల పర్యంతం [illegible] తిరిగి

'శ్రీమత్ రామానుజస్తుతి రత్నావళి' (లఘుకావ్యం)
రచయిత :— శ్రీ వేముగంటి నరసింహాచార్యులు
వెల :— రూ. 5 రూపాయి
ప్రాప్తిస్థానం :— శ్రీ వేముగంటి నరసింహాచార్యులు
రామమందిరం
సిద్దిపేట—502103
మెదక్ : జిల్లా

'పాపవటీకు శ్రీ దోష దుర్దాంత దుర్మత వాదాళిని ఖండఖండములుగా మర్దించిన తిభామూర్తి.

''శ్రుతే రామానుజాయ నమః '' ఇది వైష్ణవుల నిత్యస్తుతి.

'[illegible] మహాను [illegible] నీ
[illegible] ద్భుకొందు
గోపు మాపింపుమ సోమనివోలునీ
మోము సొంపున మలంచిన స్మరింతు
చలువలూరించు చెలువారు [illegible]
వలువ కన్నెకు నమస్కృతి పొనర్తు
వేదమ్ము మావగా కింకరా మా నీ యూర్ధ్వ
పుండ్ర సౌభాగ్య విస్ఫూర్తి వంతు''

—నని మహామాన్వితులైన భగవద్రామానుజులను ధ్యానించారు.

కావ్యకారులు మానవాళి అంతా పరమాత్ముని సన్నిధానమేనని ఎలుగెత్తి చాటిన వారు.

''కుల భేదరహితముగ, ఉ
జ్జ్వల భావము వరలి సకల జనులను మోక్షా
ర్హితులను జేయ సుపథము
వెలయించిన వారు ''

''రామానుజార్య దివ్యా
జ్ఞామహిమము సర్వకాల సర్వదిశలను
ద్దామ పరిస్ఫురిత కలితం
బై [illegible] గాక భాసురమగుచున్''

—అని కవి [illegible] మునింపారు.

శ్రీ రామానుజుల [illegible] శాస్త్ర, వేదాంతాన్ని, సందేశాన్ని [illegible] సుబోధకంగా సుమధుర శైలిలో రచించిన శ్రీ వేముగంటి వారు ధన్యులు.

సాహిత్యాభిమానులందరూ తప్పక చదవ వలసిన, [illegible] తోపాటు పారాయణ గ్రంథాలలో ఒకటిగా చేర్చదగిన [illegible] 'శ్రీమత్ రామానుజ స్తుతి రత్నావళి'

— తిరునగరి శ్రీనివాస్

తెలుగు పాట
(సిద్ధాంత వ్యాసం)

ఇది డాక్టరేట్ కోసం మద్రాసు విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాంతవ్యాసం. ఈ పుస్తకం చదవని వాళ్లకు తెలుగు సినిమా పాట విశ్వవిద్యాలయాల్లో పరిశోధన చెయ్యడానికి తగిన స్థాయిలో ఉందా అన్న సంశయం కలుగుతుంది. కానీ దీన్ని చదివిన తర్వాత సినిమా పాట మీద ఇంకా పరిశోధించాల్సిన అంశాలు చాలా ఉన్నాయన్న ఆలోచనరాక తప్పదు. అరవై యేళ్ళ తెలుగు సినిమా పాట మీద పడ్డ ప్రభావమూ,

రచన: పైడిపాల

వెల: సాదా ప్రతి: 95 రూ.

గ్రంథాలయ ప్రతి: 150 రూ.

పుటలు: 370

ప్రతులకు: నవోదయ పబ్లిషర్స్,
కార్ల్‌మార్క్స్ రోడ్,
విజయవాడ—520002.

పొందిన పరిణామం ఈ పుస్తకంలో కూలంకషంగా చర్చించబడ్డాయి.

1931లో పుట్టిన తెలుగు సినిమా పాట ఏఏ దశల్లో ఏఏ ప్రభావాల వల్ల ఏఏ పరిణామాలు చెంది ప్రస్తుత రూపాన్ని పొందింది అనే శాస్త్రీయ అధ్యయనం మీద ఎవరి దృష్టీ పడలేదు. ఆ ఆనవాళ్ళు చెరిగిపోకుండా ఉంచడానికే ఈ పరిశోధన అని రచయిత నేపథ్యంలో చెప్పుకున్నారు. ఈ గ్రంథరచయిత స్వయంగా గీత రచయిత కావడం కూడా ఈ పుస్తకం ఇంత అందంగా రావడానికి దోహదం చేసిందని చెప్పవచ్చు

మాటల్లో చెప్పలేని ఏ అనుభూతినైనా అందంగా మనసుకు హత్తుకొనేలా చెప్పడానికే పాట నిర్దేశింపబడింది. మనసు మాటకందని నాడు మధురమైన [illegible] వేటూరి సాహిత్య సంగీత, సన్నివేశాలతో త్రివేణీసంగమాత్మకమైన పాట తెలుగు సినిమాలకు టానిక్ లాంటిది. అంతటి బలవర్ధకమైన ఈ మాధ్యమం ఏ విధంగా మార్పు చెందుతూ వచ్చిందో ఈ పుస్తకాన్ని చదివితే తెలుస్తుంది.

రచయిత తన పరిశోధనను 1. నేపథ్యం 2. తెలుగు సినిమా పాట—పుట్టు పూర్వోత్తరాలు 3. సంప్రదాయం—సినిగేయం 4. జానపదం—సినీ పదం 5. ఆధునికత—సినీకవిత 6. నేటి పాట—రేపటి బాట అనే ఆరు అధ్యాయాలుగా విభజించి చర్చించారు.

నేపథ్యంలో సినిమా పాట మీద జరిగిన కృషి గురించి, ప్రస్తుత పరిశోధనా వ్యాసం గురించి, పరిమితుల గురించి, పాట యొక్క ప్రయోజనం గురించి చెప్పడం జరిగింది. వ్యాకరణం, భాషా సంపద, భావపుష్టి మొదలైన అంశాలలో సినిమా కవుల ప్రజ్ఞాపాటవాలు ఇందులో కనిపిస్తాయి. కవికి కవిత్వానికి కావలసిన భాష, భావుకత, రసం, ధ్వని, అలంకారాలు, ఛందస్సు మొదలైన లక్షణాలు ఎంత వరకు సినిమా కవులు [illegible] చెప్పడంలో రచయిత సఫలీకృతులయ్యారని నిర్ద్వంద్వంగా చెప్పవచ్చును.

సినిమా పాట పుట్టు పూర్వోత్తరాల గురించి చెబుతూ అరవైయేళ్ళ తెలుగు సినిమా పాటకు

అరుణోదయం (1931-37), బాలోదయం (1938-50) రాగోదయం (1951-60), ప్రౌఢోదయం (1951-70) మధ్యోదయం (1971-78) అయోమయం (1979-91) అనే ఆరు దశలుగా విభజించి చూపారు. ఏఏ దశల్లో ఏఏ రచయితల పాటలు తెలుగు సినీ చిత్రాల్లో పల్లవించాయో ఆ పాటలు చెందిన పరిణామం ఏ విధంగా జరిగిందో ఇందులో చెప్పటం జరిగింది. అయోమయం అని చివరి దశకు పెట్టిన పేరు ప్రస్తుతం వస్తున్న సినిమా పాటలకు చక్కగా సరిపోతుంది.

సంప్రదాయాన్ని వదిలి ఏ కళా ప్రక్రియా రాణించలేదు. సినీగేయాల మీద కూడా ఈ ప్రభావం తప్పకుండా పడింది. అలా ప్రభావితమైన సంప్రదాయిక ధోరణులలో పురాణాలు, కావ్యాలు, నాటకాలు, వాగ్గేయ కారుల సాహిత్యం, జానపద సాహిత్యాలను ప్రధానంగా చెప్పుకోవచ్చు. సినిమాలలో ప్రయోగించిన శ్లోకాలకూ, పద్యాలకూ పాటల్లో స్థానం అంతకు ముందులేని గుర్తింపు వచ్చింది. 'కౌసల్యా సుప్రజా....' 'పరిత్రాణాయ సాధూనాం....' 'శుక్లాం బరధరం...' వంటి శ్లోకాలు ఇందుకు నిదర్శనం!

జానపద సాహిత్యం కూడా సంప్రదాయంలో ఒక భాగమే అయినప్పటికీ దానికున్న విస్తృతినీ, ప్రత్యేకతనూ దృష్టిలో ఉంచుకుని, సినిమా పాట మీద దాని ప్రభావాన్ని ప్రత్యేకమైన అధ్యాయంలో రచయిత పేర్కొన్నారు. ఈ జానపద సాహిత్యాన్ని తిరిగి వచనశాఖ, గేయశాఖ, దృశ్యశాఖ అనే మూడు విధాలు, వచనశాఖలోని జాతీయాలు, పొడుపు కథలూ, దృశ్యశాఖలోని హరికథలూ, బుర్రకథలూ లాంటి కళారూపాలు తెలుగు సినిమా పాటపై ఎంతటి ప్రభావాన్ని చూపాయో ఇందులో చూపించారు రచయిత. జానపద గేయాల్లోని మేలుకొలుపు పాటలు, తత్వాలు, పెళ్ళిపాటలు, స్త్రీల పాటలు... చెప్పుకుంటూ పోతే సినిమా పాటవాళ్ళు ఉపయోగించుకున్నతీరు మనకు ఆశ్చర్యాన్ని కలుగజేయక మానవు

ముత్యాల సరాల నుంచి ఆధునిక కవితా ధోరణులైన భావకవిత్వం, విప్లవ కవిత్వం, అభ్యుదయ కవిత్వాల యొక్క ప్రభావాలు తెలుగు సినిమా పాట మీద ఏ విధంగా ప్రసరించాయో ఆధునికత-సినీ కవిత అన్న అధ్యాయంలో రచయిత సవిస్తరంగా నిరూపించారు. సుబ్బారావు నుండీ నేటి వేటూరి వరకూ కాలానుగుణంగా గీత రచయితలు పై ప్రభావాలకు లోబడి పాటలు రాసిన వాళ్ళే! ప్రస్తుతం వస్తున్న 'కవిత్వంలో అస్పష్టత' ఒక విధంగా సినిమా పాటల్లో కూడా చోటు చేసుకుంటోంది. కేవలం శబ్దాడంబరాల [illegible] తప్పిస్తే హాయిగా వినడానికి పాటలో కవిత్వం పాలు తక్కువై పోయింది.

నేటి పాటలగురించి చెబుతూ రచయిత కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చినప్పటికీ ఇప్పుడొస్తున్న మంచి పాటలని కూడా ఈ పుస్తకంలో ఉదహరించి చూపారు. తెలుగు సినిమా పాటకు వయస్సు మీద పడుతున్నా అది నిత్యయవ్వనంతో తుళ్ళిపడుతూనే ఉంది. ఇప్పుడొస్తున్న 'మోత' ఒక ప్రక్క పాట నడుము విరగ్గొడుతున్నా మరోపక్క సినిమా వనంలో నూతన వసంతాన్ని నింపుతోంది. చివరిగా ఈ పుస్తకంలో సవరణలినదగ్గ చిన్న చిన్న లోటుపాట్లు చెప్పుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం.

తెలుగు సినిమా పాట [illegible] ఎన్ని మార్పులు చెందుతూ వచ్చినా [illegible] నానడానికి [illegible]

కెంతటి పాత్ర ఉందో, అంతే ప్రాధాన్యత నేపథ్య గాయనీ గాయకుల కూడా ఉంది. పుస్తకం చివర్లో గీత రచయితల గురించి టూకీగా చెప్పినట్లే వారికూడా రెండు మూడు పుటలు కేటాయించి ఉంటే బాగుండేది,

'స్నేహమే నా జీవితం. స్నేహమేరా శాశ్వతం..." అన్న పాట 'నిప్పులాంటి మనిషి' లోది. స్నేహమేరా జీవితం' చిత్రంలోనిదని రచయిత పొరబడ్డారు.

'నాటు పాటలు' అనే పద ప్రయోగం (పే 2) జానపద గీతాలకు సమానార్థంలో ప్రయోగించడం అంత సమంజసంగా లేదు.

పై వాటిని మినహాయిస్తే ఈ మధ్యకాలంలో తెలుగు సినిమా పాట మీద ఇంత మంచి పుస్తకం రాలేదని నిర్మొహమాటంగా చెప్పవచ్చు. సిద్ధాంత వ్యాసం అన్న దృష్టితో కాకుండా సామాన్య పాఠకుడు సైతం సులభంగా చదివి అర్థం చేసుకునేలా ఈ పుస్తకాన్ని తీర్చిదిద్దారు రచయిత. ఈ గ్రంథంలో ఒకటి రెండు ముద్రారాక్షసాలు తప్ప ఎక్కువగా కనిపించవు. బాపు గీసిన అందమైన అట్టమీది బొమ్మ పుస్తకం చూడగానే చదివింప జేస్తుంది. ఆఫ్‌సెట్‌లో ముద్రించిన పుస్తకం వెల కొంచెం ఎక్కువగా అనిపించినా, సినిమాపాట గురించిన సమాచారం ఇంతా ఎక్కువే ఉందన్న సత్యాన్ని మాత్రం ఒప్పుకోక తప్పదు. ఈ గ్రంథ రచనలో రచయిత నిజాయితీగా కృషిచేశారన్న విషయం ఈ పుస్తకాన్ని ఆమూలాగ్రం చదివిన వారికి తెలుస్తుంది

తెలుగు సినిమా పాట గురించి మార్గాలను ఉన్నవాళ్ళు ఈ పుస్తకాన్ని దగ్గర పెట్టుకుని మాట్లాడితే ఆ ఉపన్యాసం గొప్పగా ఉంటుందన డంలో సందేహంలేదు.

-మణిగోపాల్

వార్తావాహిని

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి -గాంధీభవన్ హైదరాబాదు

తేది 13-4-93 నాడు జౌరా (మొరెనా జిల్లా మధ్యప్రదేశ్)లో సర్వసేవా సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. 20వ తేదీవరకు కూడా ప్రతిరోజు సమావేశాలు కొంతసేపు జరిగినవి.

ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీ బి. వెంకటరామారావు 2) శ్రీ లవణం 3) శ్రీ బిర్దీచంద్ చౌదరి. 4) శ్రీ కుమ్మరి గోపాలక్రిష్ణయ్య, 5) కుమారి యం. యల్. సుకుమారి 6) శ్రీ శ్రీకాంత్‌రెడ్డి మరిద్దరు కలిసి 8 మంది ప్రతినిధులుగ పాల్గొనగా ముగ్గురు యువకులు వరంగల్ జిల్లాకు చెందిన వారు శిబిరార్థులుగ పాల్గొనిరి. మొత్తం 11 మంది మన ప్రదేశం నుండి వచ్చి పాల్గొనిరి. ఒక యువకుడు భరతనాట్యాన్ని ప్రదర్శించెను. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుండి అస్సాం, మణిపూర్, నాగాలాండ్ వరకు వచ్చిన యువకులచే ప్రతిదినము సాంస్కృతిక కార్యక్రమములు ప్రదర్శించబడెను అన్ని రాష్ట్రాల సంస్కృతి దర్శనం లభించెను బహిరంగ సభలో 5,6 వేల మంది పాల్గొనిరి.

అన్ని ప్రదేశాల ప్రముఖ కార్యకర్తలు తమ ప్రదేశ్ సర్వోదయ సంఘ సమావేశములో వివరించిరి. ఇంకను వివిధ కార్యక్రమాలు, వివిధ సమావేశాలు జరిగినవి జౌరాలో గల మహాత్మాగాంధీ సేవాశ్రమాన్ని ప్రతినిధులు దర్శించి అచటి అద్భుతమైన కార్యక్రమాలను ప్రతినిధులు తెలుసుకొని శ్రీ సుబ్బారావును ప్రశంసించిరి భోజన నివాస వసతులు బాగున్నవి

ఉచిత హిందీ శిక్షణా తరగతులు ప్రారంభం - అనకాపల్లి

స్థానిక బి ఆర్ అంబేద్కర్ హైస్కూలులో ఆదివారం సాయంకాలం ఉచిత హిందీశిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. కె. నరసింహమూర్తి అధ్యక్షత వహించారు. మాజీ కౌన్సిలర్ పొట్ల అప్పారావు, అల్. సన్యాశిరాయుడు, హిందీ విద్యాలయ వ్యవస్థాపకులు పి. ఎస్ జగ్గారావు తదితరులు హిందీయొక్క ప్రాముఖ్యతను వివరించారు.

విద్యాలయములకు, సహాయక ప్రచారకులకు

1. సహాయక ప్రచారకులు, తమ నెలవారి మాసిక కార్య వివరణ పత్రముల ఒక కాపీని మీ ప్రాంతీయ సంగఠకులకు తప్పక సరిగ పంపుకొనవలెను.

2 హిందీ మహా విద్యాలయ విశారద, విద్యాలయ పంకజ విద్యాలయములకు సంబంధించిన మాసిక కార్య వివరణముల కాపీని ఈ క్రింది చిరునామాలకు తప్పని సరిగ పంపుకొనవలెను.

1. మీ ప్రాంత సంఘటకులకు

2. Director of School Education, Govt. Andhra Pradesh.
   Hyderabad-500 004.

3r The Regional Officer, Central Hindi Directorate,
   Kendreeya Sadan' Ist Floor, Sultan Bezarj
   Hyderabad-500195.

8. సహాయక ప్రచారకులు, స్వతంత్ర ప్రచారకులు తమ ప్రార్థనా పత్రములలోను మాసిక కార్యవివరణములలోను, చిరునామా స్పష్టముగ వ్రాసి పిన్‌కోడ్ నెంబరు వేయ ప్రార్థన.

కార్యదర్శి

పరీక్షా విభాగము

ప్రచారకులకు విజ్ఞప్తి

తేది 12-9-93 సెప్టెంబరు 1993న జరుగు ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలకు అస్థాయీకేంద్రము స్థాపించవలెనన్న విద్యార్థులు 40 నుండి 50 వరకు ఉండ వలయును, అంతకు తగ్గినచో అస్థాయి కేంద్రము ఇచ్చుట జరుగదు.

ఆయా ప్రాంతములలో అస్థాయీకేంద్రము స్థాపించవలెనన్న పరీక్ష ఫీజు చెల్లించు గడువుకు ఒక నెల ముందుగా అనుమతి పొందవలెను. తరువాతి పరీక్ష దరఖాస్తులు ఫీజులు పంపవలెను.

ముందుగా అస్థాయీకేంద్ర అనుమతి పొందకుండా పరీక్ష ఆవేదన పత్రములు పంపినచో దగ్గరలోని పరీక్షాకేంద్రమునకు మార్చబడును.

1993 సెప్టెంబరులో జరుగు ప్రవేశిక పరీక్షలకు ఆంధ్ర శాఖనుండి విడిగా అస్థాయీ కేంద్రము ఇచ్చుట జరుగదు. ఇదివరకటి వలెనే కేంద్రసభ మద్రాసువారి విశారద, ప్రవీణ, పరీక్షలు నిర్వహించు కేంద్రములలోనే జరుగును.

పరీక్షా కార్యక్రమం

ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలు జరుగు తేదీలు : 12 సెప్టెంబర్, 1993

ప్రవేశిక, రాష్ట్రభాష విశారద, రాష్ట్రభాష ప్రవీణ : 11 సెప్టెంబర్ 1993
పరీక్షలు జరుగు తేదీలు 12 సెప్టెంబర్ 1993

కార్యదర్శి


అందమైన ముద్రణకు

దక్షిణ భారత ప్రెస్

ఖైరతాబాదు, హైదరాబాదు-4

* తెలుగు
* హిందీ
* ఇంగ్లీషు
* సంస్కృత

భాషలలో ముద్రించబడును.



ఫోన్ : 37447

Edited Printed and Published by A. Sankara Sastry on behalf of the D. B. Hindi-Prachar Sabha- Andhra, Khairatabad. Hyderabad-500 004.